ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 14, నవంబర్ 2022 16 పేజీలు





## రామయ్యను దర్శించుకున్న వేలాది మంది భక్తులు

16లో...

2లో...



# భవిష్యత్ ఎర్రజెండాదే..

తెలంగాణలో వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం, సిపిఐ, టీఆర్ఎస్ కలిసి పనిచేస్తాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. రాష్ట్రంలో బీజేపీ రాకుండా నిలవరించాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యమన్న ఆయన మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పొత్తు వల్లే టీఆర్ఎస్ విజయం సాధించిందని అన్నారు. మోడీని ఎదుర్కొనే దమ్ము కమ్యూనిస్టులకే ఉందని సిఎం కేసీఆర్ గ్రహించారన్నారు. ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన సభలో ఆయన ప్రసంగించారు.

ఖమ్మం రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:

- టీఆర్ఎస్‌తో పొత్తు కొనసాగుతుంది
- ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో అన్ని సీట్లు గెలుస్తాం
- పాలేరులో సిపిఎం పోటీ చేయటం ఖాయం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



# మునుగోడుతోనే ముగిసింది

టీఆర్ఎస్‌తో ఎన్నికల పొత్తు మునుగోడు ఎన్నికలతో ముగిసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. మునుగోడులో బీజేపీని ఓడించాలనే తమ లక్ష్యం నెరవేరిందని, భవిష్యత్‌లో టీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందో లేదో ఇప్పుడే చెప్పలేమని అన్నారు. ఆదివారం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రధాని పర్యటనకు నిరసన తెలిపే కార్యక్రమంలో సిపిఐకి చెందిన ఏడు వేలం మంది కార్యకర్తలను అరెస్టు చేశారని, ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ అడ్రస్ లేకపోవడం విచారకరమన్నారు.

ప్రభాతవార్త, ఖమ్మం

- బీజేపీని ఓడించాలన్న లక్ష్యం నెరవేరింది
- టీఆర్ఎస్‌తో పొత్తుపై ఇప్పుడే చెప్పలేం
- సింగరేణి ఎన్నికల్లో టీఆర్ఎస్‌తో పొత్తు ఉండదు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



2లో...

# అభివృద్ధికి పెద్దపీట

**నిధులన్నీ గ్రామాలకే వినియోగం**
**మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్**

రఘునాథపాలెం, నవంబర్ 13 ప్రభాతవార్త: పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తయిన సిమెంట్ రహదారులను ఆదివారం నాడు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. బూడిదెంపాడు గ్రామంలో సర్పంచ్ షేక్ మీరా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ.. తన కోటా నుంచి ప్రతి ఏటా విడుదలవుతున్న నిధుల మొత్తాన్ని మండలంలోని అన్ని గ్రామాలకు కేటాయించి అభివృద్ధి పనులకు పెద్దపీట





# హత్యా..? ఆత్మహత్యా?

- ఆస్పత్రిలో అసలేం జరిగింది
- ఆస్పత్రి భవనంపై నుండి దూకి వ్యక్తి ఆత్మహత్యాయత్నం
- ప్రాణాపాయ స్థితిలో హడావుడిగా డిశ్చార్జ్
- ఇంటికి చేరేలోపే వ్యక్తి మృతి
- మృతిపై పలు అనుమానాలు
- నోరుమెదపని వైద్యాధికారులు

2 లో..

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అసలేం జరుగుతుంది..? ప్రాణాలు కాపాడాల్సిన హాస్పిటల్‌లో ఓ వ్యక్తి ఆత్మహత్యకు దారితీసిన పరిస్థితులు ఏంటి..? అసలు ఇది ఆత్మహత్యా? హత్యా? ఈ ప్రశ్నలన్నింటికీ భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్యుల నుంచి మౌనమే సమాధానం అవుతోంది. చికిత్స కోసం వచ్చిన ఓ వ్యక్తి ఆస్పత్రి భవనం పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడాల్సిన అగత్యం ఎందుకు ఏర్పడిందన్న అనుమానాలను నివృత్తి చేసేవారే కరువయ్యారు. వ్యక్తి ఆత్మహత్య పాపం తమకు అంటకుండా హడావుడిగా ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసి చేతులు దులుపుకున్న అధికారులు మరణానికి మాత్రం తగు కారణాలు చూపకుండా దాటవేత దోరణి అవలంబిస్తుండడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

- చెరకు మద్దతు ధర ప్రకటించకుండానే క్రషింగ్ ప్రారంభం
- రూ.3,500 మద్దతు ధర చెల్లించాలని చెరకు రైతుల డిమాండ్
- ఎండి నామా కృష్ణయ్య వాహనాన్ని అడ్డగించి ఆందోళన



16లో...

## చెరకు రైతులకు చేదును మిగిల్చిన మధుకాన్ షుగర్స్

# భవిష్యత్ మనదే..

(మొదటి పేజీ తరువాయి..)

త్వరలో జరగబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఖాయమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మం రూరల్ మండలం ముత్తగూడెం గ్రామంలో అమరజీవి చిన్న మొలకయ్య వర్ధంతి సభ ఆదివారం నిర్వహించారు. మొలకయ్య స్తూపానికి నివాళులర్పించి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ రాకుండా నిలవరించాలంటే కమ్యూనిస్టులతోనే సాధ్యమని, సిఎం కేసీఆర్ మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టులతో పొత్తు పెట్టుకొని విజయం సాధించారని వివరించారు. మోడీని ఎదుర్కొనే దమ్ము కమ్యూనిస్టులకే ఉందని సిఎం కేసీఆర్ గ్రహించారన్నారు. దీంతో తెలంగాణలో వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఎం,సిపిఐ,టీఆర్ఎస్ కలిసి పనిచేస్తాయని వివరించారు. ఉమ్మడి ఖమ్మం,నల్లగొండ జిల్లాల్లో అన్ని అసెంబ్లీ స్థానాలను గెలుచుకునేందుకు అవసరమైన కార్యచరణను రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. టీఆర్ఎస్‌తో పొత్తు ఉన్నప్పటికి టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై ఎప్పటికప్పుడు నిలదీస్తామన్నారు. ఏది ఏమైనా పాలేరులో ఎర్రజెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్రామాల్లో సిపిఎం,సిపిఐ,టీఆర్ఎస్ పార్టీ నాయకుల, కార్యకర్తల మధ్య ఏమైనా మనస్పర్థలు ఉంటే వాటిని సరిచేసుకోవాలని సూచించారు. పాలేరులో సిపిఐ,టీఆర్ఎస్ సిపిఎంకు సహకరిస్తాయని, అదే విధంగా మిగతా నియోజకవర్గాల్లో సిపిఐ,టీఆర్ఎస్ పోటీ చేసిన స్థానాల్లో సిపిఎం కూడా సహకరిస్తుందని తెలిపారు. మతోన్మాద బీజేపీని రాష్ట్రంలోకి రానివ్వకుండా ఉండేందుకే టీఆర్ఎస్‌తో కలిసి ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, పార్టీ మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఊరడి సుదర్శన్‌రెడ్డి, తోట పెద్ద వెంకటరెడ్డి, నందిగామ కృష్ణ, పి.సంగయ్య, తాటి వెంకటేశ్వర్లు, వడ్లమూడి నాగేశ్వరరావు, ఽ.గురవయ్య, బి. నాగేశ్వరరావు, ఏర్పుల జాని, పి.వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడుతోనే ముగిసింది

(మొదటి పేజీ తరువాయి..)

టీఆర్ఎస్‌తో ఎన్నికల పొత్తు మునుగోడు ఎన్నికలతో ముగిసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. మునుగోడులో బీజేపీని ఓడించాలనే తమ లక్ష్యం నెరవేరిందని, భవిష్యత్‌లో టీఆర్ఎస్‌తో పొత్తు ఉంటుందో లేదో ఇప్పుడే చెప్పలేమని అన్నారు. ఆదివారం సిపిఐ ఖమ్మం జిల్లా కార్యాలయం గిరిప్రసాద్ భవనంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పారు. టీఆర్ఎస్‌తో వచ్చే ఎన్నికల్లో పొత్తు కొనసాగుతుందని మీకు కొత్తగూడెం, సిపిఎంకు పాలేరు సీట్లు ఇస్తామని ఎన్నికల ఖర్చులకు డబ్బు లు కూడా ఇస్తామని టీఆర్ఎస్ ఆఫర్ చేసిందని జరుగుతున్న ప్రచారంపై విలేకర్లు ప్రశ్నించగా అవన్నీ పచ్చి అబద్దాలని ఆయన కొట్టిపారేశారు. ఇలాంటి పుకార్లు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. తమది సిద్ధాంతపరమైన పారీ, మాకు ఒక లక్ష్యం ఉంటుంది. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏ ప్రభుత్వానైనా ఎదిరిస్తాం. అందుకు ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొంటామన్నారు. నిన్ననే ప్రధాని తెలంగాణలో పర్యటించారు. ఆ సందర్భంగా సిపిఐకి చెందిన ఏడు వేలం మంది కార్యకర్తలను అరెస్టు చేశారని, అందులో నేను కూడా ఉన్నానని తెలిపారు. టీఆర్ఎస్ మాటలు చెప్పింది కాని ప్రధాని పర్యటనకు నిరసన తెలిపే కార్యక్రమంలో అడ్రస్ లేకపోవడం విచారకరమన్నారు. ప్రధానిగా మోడీ ఎక్కడికైనా పర్యటించే అధికారం ఉందని, కాని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ పర్యటన జరపడంపైన తమ అభ్యంతరమన్నారు. విభజన హామీలతో సహా అనేక సమస్యలను పరిష్కరించకుండా పర్యటనలకు రావడం, అబద్దాలు చెప్పటం అలవాటుగా మారిందని, అందువల్ల నైతికంగా ప్రధాని మోడీకి పర్యటించే అర్హత లేదని చెప్పామని అన్నారు. అందుకే తాము నిరసన తెలిపామన్నారు. పైగా రామగుండంలో రెండు సంవత్సరాల క్రితం ఉత్పత్తి ప్రారంభమైన ఎరువుల కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించటం ఏమిటని ప్రశ్నించడం తప్పు ఎలా అవుతుందన్నారు. సింగరేణి ప్రైవేటీకరణ లేదని చెబుతున్న ప్రధాని అనేక బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. సింగరేణి రాష్ట్ర వాటా 51 శాతంగా ఉందని, అందువల్ల కేంద్రం ఎలా ప్రైవేట్‌పరం చేస్తుందని చెప్పటాన్ని కూడా సాంబశివరావు తప్పుపట్టారు. ఇల్లందు సమీపంలోని కోయగూడెం, సత్తుపల్లి, మందమర్రిలోని కేకేఖని ప్రైవేట్‌పరం చేసింది నిజంకాదా అని సాంబశివరావు ప్రశ్నించారు. ప్రధాని స్థాయిలో ఉన్న వ్యక్తి హుందాగా వ్యవహరించాల్సింది పోయి దిగజారుడు రాజకీయాలకు, చిల్లర రాజకీయాలకు పాల్పడటం, అబద్ధాలు ఆడటం సిగ్గుచేటని విమర్శలు గుప్పించారు. మోడీ హయంలో ప్రైవేటీకరణ దిశగా దేశాన్ని తీసుకుపో తున్నారని, ఇది తీవ్ర అభ్యతరకరమన్నారు. మోనిటైజేషన్ పైప్‌లైన్ పేరుతో ప్రభుత్వ ఆస్తులు అమ్మేందుకు వీలుగా పార్లమెంట్ చట్టం చేసిందని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి ప్రతి పేదవాడికి 15 లక్షల రూపాయలు అకౌంట్లలో జమ చేస్తామని చెప్పింది నిజం కాదా అని అన్నారు. 2014లో మొదటిసారి అధికారంలోకి వచ్చిన మోడీ పార్లమెంట్ భవనంలో నేలను ముద్దాడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ పాలన ఫాసిజాన్ని తలపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ పాలన కూడా నైజాం పాలనను గుర్తు చేస్తుందని దాన్ని మార్చుకోవాలని, ప్రజారంజక పాలన అందించాలని హితవు పలికారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జానిమియా, గోవిందరావు, కరుణాకర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు పెద్దపీట వేశా

(మొదటి పేజీ తరువాయి..)

వేశానన్నారు. సుమారు 49 లక్షల వ్యయంతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ 17 పనులను మంత్రి గ్రామస్థుల సమక్షంలో ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో డప్పు వాయిద్యాలు, కొమ్ము నృత్యంతో బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ల మంజూరు ధృవీకరణ పత్రాలు, గుర్తింపు కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గౌరి, జడ్పీటీసీ ప్రియాంక, ఎంపీటీసీ రాణి, మార్కెట్ చైర్మన్ లక్ష్మి ప్రసన్న, డిపిఓ జి.హరిప్రసాద్, ఇఇ కెవికె శ్రీనివాసరావు, ఎంపిడివో రామకృష్ణ, నాయకులు వీరూనాయక్, వల్లభనేని అప్పారావు, తేజావత్ శంకర్, వైస్ ఎంపీపీ రవి, మందడపు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థ ఉద్యోగుల ఆరోగ్య భద్రత ప్రభుత్వ బాధ్యత : మంత్రి పువ్వాడ

ప్రభాతవార్త నవంబర్ 13, ఖమ్మం:



రాష్ట్ర ఆర్టీసీ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్యంపై టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ పేరిట హెల్త్ క్యాంప్ చేపట్టిందని వారి ఆరోగ్య బాధ్యత సంస్థపై ఉందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం బస్టాండ్ నందు నిర్వహించిన టీఎస్ ఆర్టీసీ గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా సంస్థలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 50 వేల మంది ఉద్యోగులకు రోగ నిర్ధారణ పరీక్షలు చేసి హెల్త్ ప్రొఫైల్ రూపొందించనున్నామని పేర్కొన్నారు. ఉద్యోగులు ఆరోగ్యపరంగా సరిగ్గా ఉంటేనే సంస్థ ఆర్థికంగా పురోగతి సాధిస్తుందన్నారు. గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్‌ను విజయవంతం చేస్తున్న ఆర్టీసీ డీఎంలు, రీజియన్ మేనేజర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లకు, వైద్యులకు, సిబ్బందిని మంత్రి పువ్వాడ అభినందించారు. దాదాపు 70కోట్ల నష్టంలో ఉన్న ఖమ్మం రీజియన్‌ను రూ. 10 కోట్లకు తగ్గించుకొని నేడు ఖమ్మం డిపోల్లోకి తీసుకురావడం గర్వకారణం అన అన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్, కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య, ఏఎంసీ చైర్మన్ లక్ష్మి ప్రసన్న, ఆర్టీసీ ఆర్ఎం ఎస్తేరు ప్రభులత, డివిఎం భవాని ప్రసాద్, ఖమ్మం యూనిట్ వైద్యులు గిరినరసింహారావు, సీనియర్ మెడికల్ అధికారి శైలజ, డాక్టర్ శ్రీనివాసరావు, డిపో మేనేజర్ శంకర్‌రావు, పర్సనల్ ఆఫీసర్ విలాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హత్యా... ఆత్మహత్యా...?

గత మూడు రోజుల క్రితం వైద్యసేవల నిమిత్తం ఆస్పత్రిలో చేరిన సారపాక ఐటీసీ పీఎస్‌పీడీ ఉద్యోగి పాల నాగేశ్వరరావు (38) అకస్మాత్తుగా ఆదివారం తెల్లవారుజాము ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించగా, మెరుగైన వైద్యం కొరకు హైద్రాబాద్ తీసుకువెళ్ళాలని, రోగి తల్లికి ఫోన్ ద్వారా తెలియజేసి ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేస్తూ లెటర్‌పై సంతకాలు పెట్టించుకుని చేతులు దులుపుకున్న సంఘటన భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో చోటు చేసుకుంది. ఆదివారం తెల్లవారు జామున పాల నాగేశ్వరరావు అకస్మాత్తుగా ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని, వెంటనే వచ్చి మెరుగైన వైద్యం కొరకు హైద్రాబాద్ తరలించాలని రోగి తల్లికి చరవాణి ద్వారా తెలియజేశారు. కొడుకు ధీనస్థితిని చూసిన వృద్ధురాలు ఏం జరిగిందో తెలియక .. ఏం చెయ్యాలో తెలియక ఆసుపత్రి సిబ్బందిని అంబులెన్స్ పిలిపించ మని కోరగా కనీసం మానవత్వం కూడా చూపకుండా తమకు సంబంధం లేదని తక్షణమే ఇక్కడి తీసుకు వెళ్ళాల్సిందిగా ఆదేశించారు. దిక్కుతోచని స్థితిలో ఆటో ను పిలుచుకుని తన కుమారుడిని తన స్వగ్రామమైన సారపాకకు తీసుకెళ్ళింది. అనంతరం హైద్రాబాద్‌కు తరలించడానికి ఐటీసీలోని వైద్యశాలకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న ఐటీసీ వైద్యులు పరీక్షించి అప్పటికే చనిపోయినట్లుగా నిర్ధారించారు.

**–వైద్యశాలలో మరణమృదగం ...!**

రోగులకు దేవాలయంగా కొలిచే భద్రాద్రి ఏరియా ఆసుపత్రి రోగుల పాలిట మరణమృదంగంగా మారిం దనడంలో అతిశయోక్తి కాదు. ఆదివారం తెల్లవారు జామున జరిగిన సంఘటన దీనికి నిదర్శనంగా చెప్పవ చ్చును. వైద్యం కోసం ఆసుపత్రిలో చేరిన రోగి స్థితిగ తులను పరీక్షించి అవగాహన చేసుకోవాల్సిన వైద్యులు వైద్యం వరకే చేసి రోగి యొక్క మానసిక స్థితిని పరిగ ణలోకి తీసుకోకుండా చేతులు దులుపుకోవడంతో ఒక నిండు ప్రాణం బలైపోయింది. ఇంత జరిగినా తమకేది పట్టనట్లు, ఇక్కడేమి జరగలేదన్నట్లు విషయాన్ని బయటకు పొక్కకుండా రహస్యంగా ఉంచడంపై అనేక అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. అనునిత్యం రోగుల పాలిట సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఎన్ని సంఘటనలు జరిగినా సిబ్బంది తీరులో మార్పు రాకపోవడం, సంఘటనలకు కారకులైన సిబ్బందిపై ఎటువంటి చర్యలకు పూనుకోని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు నిర్ణయాలే కారణమని మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**–నాగేశ్వరరావుది హత్య ... ఆత్మహత్య ...?**

సభ్యసమాజం సిగ్గుపడే రీతిలో ఆదివారం తెల్లవారుజామున భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు జరిగిన సంఘటనపై నాగేశ్వరరావుది హత్యనా ... లేక ఆత్మహత్యనా ..? అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. సర్వసాధారణంగా ఒక రోగి మానసిక స్థితి సరిగ్గా లేక ఆత్మహత్యయత్నం చేస్తే విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తక్షణమే స్థానిక పోలీసు స్టేషన్ లోను, పై అధికారులకు సమాచారం లిఖితపూర్వకంగా తెలియజేయాల్సి ఉంటుంది. కానీ ఆదివారం ఉదయం సుమారు 4-5 గంటల మధ్యలో జరిగిన సంఘటనను రాత్రి 8 గంటల వరకు కూడా పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తుంది. నాగేశ్వరరావు స్నేహితులను జరిగిన సంఘటనపై ఆసు పత్రి వద్ద ఆరా తీయగా నాగేశ్వరరావు ఆసుపత్రి పైభాగ మునకు చేరుకుని అక్కడ నుండి కిందకు దూకడం జరిగిందని, దాని వలన తీవ్రంగా గాయపడి అధిక రక్తస్రావం జరగడంతో తల్లికి సమాచారం ఇచ్చి వెంటనే ఆసుపత్రి నుండి డిశార్చ్ చేసి మెరుగైన వైద్యం పేరుతో బయటకు పంపించినట్లు వాపోతున్నారు. నాగేశ్వరరావు సంఘటనను ఆసుపత్రి సిబ్బంది ఇంత రహస్యంగా ఉంచడంపై అనేక అనుమానాలకు తావిస్తుంది.

**–పర్యవేక్షణ కొరవడిన జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారులు**

నిత్యం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జరుగుతున్న సంఘటనలపై జిల్లా వైద్యాధికారులు ఆ సమయం వరకే తూ..తూ.. మంత్రంగా షోకాజ్ నోటీస్‌లు ఇచ్చి చేతులు దులుపుకోవడం జరుగుతుంది. గతంలో జరిగిన ఒక వృద్ధురాలిని ఆసుపత్రిలో చేరిన 24 గంటల్లో కుటుంబసభ్యులకు సమాచారం లేకుండా అనాథ శరణాలయంలో చేరిపించిన సంఘటనపై ప్రభాతవార్త వెలుగులోకి తీసుకువచ్చిన సిబ్బందిపై ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు కనపడడం లేదు. ఏరియా ఆసుపత్రి సిబ్బందిపై జిల్లా వైద్యాధికారుల ఉదాహీనతను ఆసరా చేసుకుని సిబ్బంది రోగుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వైద్యం కోసం వచ్చే రోగుల పట్ల చులకన భావంతో ప్రవర్తిస్తున్నారని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఆదివారం జరిగిన సంఘటనపై పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

**–జరిగిన సంఘటనపై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను వివరణ కోరగా**

జరిగిన సంఘటనపై ఏరియా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డా.ముదిగొండ రామకృష్ణను ప్రభాతవార్త వివరణ కోరగా .... తాను సెలవులో ఉన్నానని, ప్రస్తు తం వరంగల్‌లో ఉన్నానని, జరిగినపై తనకు సమా చారం తెలియదని, పూర్తి వివరాలు తెలుసుకుని పై అదికారులకు తెలియజేస్తానని చెప్పారు. సాయంత్రం మరొక్కసారి ప్రభాతవార్త వివరణ కోరగా సంఘటన జరిగిన మాట వాస్తవమేనని, రోగి మానసిక స్థితి సరిగ్గా లేదని, దాని కారణంగా గాయాలు పాలయ్యాడని మెరుగైన వైద్యం కొరకు ఏరియా ఆసుపత్రి నుండి హైద్రాబాద్ ఆసుపత్రికి సిఫార్సు చేశామని, వారి కుటుంబసభ్యులు మెరుగైన వైద్యం కొరకు రోగిని తరలించకుండా ఇంటి వద్ద ఉంచుకోవడం వలన ప్రాణాలు కోల్పోయాడని తెలియజేశారు.

**–స్థానిక పోలీసు స్టేషన్‌కు సైతం సమాచారం ఇవ్వని వైద్యాధికారి**

ఆదివారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో ఏరియా ఆసుపత్రిలో జరిగిన సంఘ టనపై స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ పీ.నాగరాజురెడ్డిని రాత్రి 7 గంటల 45 నిమిషాలకు ప్రభాతవార్త వివరణ కోరగా ఇప్పటి వరకు మృతుని కుటుంబసభ్యుల నుండి కానీ, ఏరియా ఆసుపత్రి సిబ్బంది నుండి కానీ స్టేషన్‌కు ఎటువంటి లిఖితపూర్వక ఫిర్యాదులు చేరలేదని, ప్రభాతవార్త సమాచారంతో జరిగిన సంఘటనపై విచారణ చేపడతామని తెలియజేశారు.

## పాత లింగాల వ్యవసాయ క్షేత్రంలో
# పద్మశ్రీ దరిపెల్లిపై డాక్యుమెంటరీ చిత్రీకరణ

**హాజరైన ముగ్గురు ముంబై వాసులు**

**మొక్కలు నాటి నీళ్లు పోసిన రామయ్య**

**జ్యూట్ బ్యాగులను అందజేసిన కడవెండి**

*కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త*

: కామేపల్లి మండలం పాత లింగాల





గ్రామంలో ఆదివారం సామాజికవేత్త డాక్టర్ కడవెండి వేణుగోపాల్ వ్యవసాయ క్షేత్రంలో పద్మశ్రీ దరిపెల్లి రామయ్య డాక్యుమెంటరీని చిత్రీక రించారు. ఇంటర్నేషనల్ ఫెస్టివల్ కాంపిటీషన్‌కు పంపించడం కోసం ముంబై నుంచి ముగ్గురు ఆకాష్, కృష్ణ, అక్షిత్‌లు గత వారం రోజులుగా వారి జీవిత చరిత్రను, సాధించిన ప్రగతిని, సామాజిక కార్యక్రమాలను చిత్రీకరిస్తు న్నారు. దరిపెల్లి మొక్కలు నాటి నీళ్ల పోశారు. సామాజికవేత్త కడవెండి వేణుగోపాల్ వారికి జ్యూట్ బ్యాగులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# 18న జరిగే భారీ బహిరంగ సభకు తరలిరండి: సండ్ర



*కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*

ఈ నెల 18వ తేదీన రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర (గాయత్రి రవి)లకు అపూర్వ స్వాగతం పలికి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు. ఆదివారం కల్లూరు వ్యవసాయ మార్కెట్‌లో మండల కమిటీ అధ్యక్షులు పాలెపు రామారావు అధ్యక్షతన జరిగిన పార్టీ మండల విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ఖమ్మం జిల్లాకు చెందిన రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్రదలు మొట్టమొదటి సారిగా ఈ నెల 18వ తేదీన సత్తుపల్లి నియోజకవర్గానికి విచ్చేయుచున్న సందర్భంగా ముందుగా కల్లూరులో పదివేల మందితో అపూర్వ ఘన స్వాగతం పలకాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచిం చారు. అనంతరం తల్లాడ నుండి కల్లూరు, పెనుబల్లి మీదుగా సత్తుపల్లి వరకు భారీ మోటార్‌సైకిల్ ర్యాలి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఐదు మండలాల నుంచి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి వీరికి స్వాగతం పలికి, సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## వికృత విద్వేషాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం: సండ్ర

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 13*

అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలితాలను తెలంగాణ రాష్ట్రంలో 80శాతానికి పైగా కుటుంబాలకు లబ్ది చేకూరిందని, స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ఆదివారం తల్లాడలో తెరాస మండల అధ్యక్షులు రెడ్డం వీరమోహనరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాయకులు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వికృత విద్వేష రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాల్సిందిపోయి అడగడుగునా అవరోధాలు కల్పిస్తుందని వాపోయారు. ఈ నెల 18న



తొలిసారిగా రాజ్యసభ సభ్యులు నియోజకవర్గానికి వస్తున్న నేపధ్యంలో స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపిపి దొడ్డా శ్రీను, దిరిశాల ప్రమీల, ఆర్ వీరమోహనరెడ్డి, డి వెంకటలాల్, డి భద్రరాజు, జివిఆర్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఎన్ వెంకట్, జె కిరణ్‌బాబు, కోసూరి వెంకట నరసింహారావు, ఓబుల సీతారామరెడ్డి పాల్గొన్నారు.

## కాకతీయ చెక్కరపరిశ్రమలో చెరుకు క్రషింగ్ ప్రారంభం



*కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*

కల్లూరు కాకతీయ పంచదార పరిశ్రమలో ఈ సీజన్‌కు గాను పరిశ్రమ వైస్ చైర్మన్ సీహెచ్. నాగేశ్వరరావు ఆదివారం స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. సంక్రాంతి వరకు క్రషింగ్ కార్యక్రమం నడుస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఏడాది 1.50 లక్షల టన్నుల చెరుకు గానుగ ఆడనున్నట్లు తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి 1.90 లక్షల యూనిట్లు ఉత్పత్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా రైతులకు విత్తనాలు, ఎరువులు, వాహన సదుపాయములు, ధరలు అన్ని అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ రఘునాథ్‌బాబు, సిడిసి చైర్మన్ ముక్కెర భూపాల్‌రెడ్డి, రైతులు శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి దశల వారీగా ఆందోళనలు

*కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*

కేజీబీవీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయునీల సమస్యల సత్వర పరిష్కారం కోరుతూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ మున్వర్ అహ్మద్ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన వివరాలను ఆదివారం వెల్లడించారు. ఈ నెల 15,16వ తేదీలలో కేజీబీవీల ఎదుట, 26న కలెక్టరేట్ ఎదుట, వచ్చే నెల 3న హైదరాబాద్‌లోని డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అదే విధంగా గిరిజన సంక్షేమ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 19న హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సర్వీస్ నిబంధనలను అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, బదిలీలు నిర్వహించాలని, పదోన్నతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వి. శ్యాంసుందర్, మండల బాధ్యులు జి. విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వాటర్ ప్యూరిఫైయర్ వితరణ

*అశ్వాపురం, నవంబర్13, ప్రభాతవార్త.*



మండలపరిధిలోని నెల్లిపాక బంజర గ్రామంలోవున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి శనివారం రామచంద్రాపురం గ్రామవాస్తవ్యులు కొమిరెల్లి శ్రీనివాసరెడ్డి కూతురు మౌనిక రెడ్డి 11వేల రూపాయల విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను అందజేశారు. ప్రతిరోజు గుడికి వచ్చే భక్తుల త్రాగునీటి సౌకర్యార్థం వాటర్ ప్యూరిఫైయర్‌ను అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆలయకమిటి సభ్యులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ శశిధర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పాయం



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:*

మణుగూరు మండలం రాజీవ్‌గాంధీనగర్‌లో ప్రముఖ వైద్యులు డాక్టర్ శశిధర్ తండ్రి చంద్రమౌళి ఇటీవల మృతిచెందడంతో ఆదివారం దశదిన కర్మలకు పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం డాక్టర్ శశిధర్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పాతూరి వెంకన్న, దొడ్డపనేని ముధుకుమార్, జి.ప్రసాద్, నవీన్, కట్కూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో విజేతలు కల్లూరు గురుకులం విద్యార్థులు



*కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*

ఈ నెల 9, 10, 11 ఆదిలాబాద్ జిల్లా బోత్స్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో కల్లూరు గురుకుల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కల్లూరు గురుకులం నుంచి 19 మంది విద్యార్థులు పాల్గొనగా ముగ్గురు విజేతలుగా గెలుపొందారు. అండర్ 17 వాలీబాల్ ప్రథమ బహుమతి కె. విజేత, పదవ తరగతి, ఎం. శశి, పదవ తరగతి, వి. ఆశాజ్యోతి పదవ తరగతిలు విజేతలుగా నిలిచారు. అలాగే అండర్ 14 క్యారమ్స్‌లో డి. అన్విత, ఏడవ తరగతి, డి. సాత్వికలు ద్వితీయ స్థానం పొందారు. విజేతలను కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత, ఉపాధ్యాయ సిబ్బంది, పీఈటీలు రజిత, త్రివేణి, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## హర్షాన్‌ను ఆశీర్వదించిన మట్టా

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 13*



మండల పరిదిలోని అన్నారుగూడంలో పొంగులేటి, మట్టా, మువ్వా అనుచరుడు షేక్ యాకూబ్‌పాషా కుమారుడు హర్షాన్ పుట్టు వెంట్రుక వేడుకలలో జిల్లా తెరాస నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పొట్టేటి బ్రహ్మారెడ్డి, తుమ్మలపల్లి రమేష్, వైస్ సర్పంచ గోవిందు నరసింహారావు, పొట్రూ శ్రీను, పిరోజ, పుట్టా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# హోరా హోరీగా గురుకులం రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు





భద్రాచలం ప్రభాతవార్త :

భద్రాచలం గిరిజన గురుకుల విద్యాసంస్థ ప్రాంగణంలో జరుగుతున్న తెలంగాణ గిరిజన గురుకుల 6వ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. క్రీడా పోటీల్లో రెండవ రోజు ఆదివారం వివిధ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించారు. అథ్లెటిక్స్ లో అండర్-17 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో పి.శ్రీతేజ జోన్ -3 భద్రాచలం(పథమ స్థానం), ఏ.వైష్ణవి జోన్ -1 ఇచ్చోడు(ద్వితీయ స్థానం), 400 మీటర్ల పరుగు పందెంలో కే. నందిని జోన్-1 ఎల్లారెడ్డి (పథమ స్థానం), కే.జహ్నవి జోన్-3 భద్రాచలం(ద్వితీయ స్థానం), 800 మీటర్ల పరుగు పందెంలో కే.నందిని జోన్-1 ఎల్లారెడ్డి(ప్రథమ స్థానం), ఆర్.మౌనిక జోన్-2 సిరిసిల్ల(ద్వితీయ స్థానం), 300 మీటర్ల పరుగు పందెంలో ఎల్.అఖిల జోన్-1 ఎల్లారెడ్డి(ప్రథమ స్థానం), ఎం.సింధు జోన్-4 జడ్చర్ల(ద్వితీయ స్థానం), లాంగ్ జంప్ లో పి.శ్రీతేజ జోన్-3 భద్రాచలం(ప్రథమ స్థానం), ఎం.సరస్వతి జోన్-1 జైనూర్(ద్వితీయ స్థానం), షాట్ఫుట్ లో పి.శ్రీతేజ జోన్-3 భద్రాచలం(ప్రథమ స్థానం), బి.పల్లవి జోన్-1 ఇంద్రవల్లి(ద్వితీయ స్థానం), డిస్క్ త్రోలో వై.బిందుప్రియ జోన్-2 కాటారం(ప్రథమ స్థానం), పి.పల్లవి జోన్-1 ఇంద్రవల్లి(ద్వితీయ స్థానం) పొందారు. అండర్ 14 విభాగంలో 100 మీటర్స్ లో ఎం.సాలా జోన్-4 వనపర్తి(ప్రథమ స్థానం), ఆర్.సునీత జోన్-1 చేగుంట(ద్వితీయ స్థానం) 400 మీటర్ల విభాగంలో ఎం.నక్షత్ర జోన్-1 ఎల్లారెడ్డి(ప్రథమ స్థానం), బి.లావణ్య జోన్-1 చేగుంట(ద్వితీయ స్థానం), 600 మీటర్ల విభాగంలో పి.ఇందు జోన్-3 భద్రాచలం(ప్రథమ స్థానం), ఎ.నక్షత్ర జోన్-2 ఎల్లారెడ్డి(ద్వితీయ స్థానం), లాంగ్ జంప్ లో పి.ఇందు జోన్-3 భద్రాచలం(ప్రథమ స్థానం), సిహెచ్.సబిత జోన్-3 కొత్తగూడెం(ద్వితీయ స్థానం), డిస్కు త్రోలో బి.వైశాలి జోన్-1 ఆసిఫాబాద్(ప్రథమ స్థానం), జి.శ్రీదేవి జోన్-3 తంగతుర్తి(ద్వితీయ స్థానం) సాధించారు. అండర్ 19 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో బి.వెన్నెల జోన్-2 పాలకుర్తి(ప్రథమ స్థానం), నిఖిత జోన్-2 ఏటూర్ నగరం(ద్వితీయ స్థానం), 400 మీటర్ల పరుగు పందెంలో బి.హరిత జోన్-1 ఎల్లారెడ్డి(ప్రథమ స్థానం), పి.దివ్య జోన్-3 భద్రాచలం (ద్వితీయ స్థానం), 800 మీటర్ల పరుగు పందెంలో బి.హరిత జోన్-1 ఎల్లారెడ్డి(ప్రథమ స్థానం), ఆర్.కళావతి జోన్-3 దామరచర్ల (ద్వితీయ స్థానం), 300 మీటర్ల పరుగు పందెంలో బి.హరిత జోన్-1 ఎల్లారెడ్డి(ప్రథమ స్థానం), ఆర్.కళావతి జోన్-3 దామరచర్ల (ద్వితీయ స్థానం), లాంగ్ జంప్ లో ఈ.నిఖిత జోన్-2 ఏటూర్ నగరర్డి(ప్రథమ స్థానం), కే.దీపిక జోన్-4 కల్వకుర్తి (ద్వితీయ స్థానం), షాట్ఫుట్ లో కే.పల్లవి జోన్-3 సుదిమల్ల (ప్రథమ స్థానం), కే.వెన్నెల జోన్-3 అంకంపాలెం (ద్వితీయ స్థానం), డిస్కు త్రోలో కే.వెన్నెల జోన్-3 అంకంపాలెం (ప్రథమ స్థానం), టి.చంద్రకళ జోన్-3 అంకంపాలెం(ద్వితీయ స్థానం) సాధించారు.

# విద్యుత్తు చట్ట సవరణ 2022 బిల్లుకు వ్యతిరేక పోరాటానికి సిద్ధంకండి

భద్రాచలం ప్రభాతవార్త:

సీఐటీయూ అనుబంధ తెలంగాణ స్టేట్ యునిటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ భద్రాచలం సిఐటి ఆఫీసులో జరిగింది. ముందుగా యూనియన్ జెండా ఆవిష్కరణ జిల్లా అద్యక్షులు కొలగాని రమేష్ చేశారు. ఈ మహాసభను ప్రారంభోపన్యాసం సిఐటియు జిల్లా కార్యదర్శి ఎజే.రమేష్ మాట్లాడుతూ.. విద్యుత్తు చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు పోరాటానికి విద్యుత్ కార్మికులు సిద్ధం కావాలని లేబర్ చట్టాలను, పని గంటలు మార్చే విధంగా మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న నల్ల చట్టాలను వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్పీడీసీఎల్ ఎంపెనీ కార్యదర్శి ఎం.ప్రసాద్ మాట్లాడుతూ.. విద్యుత్ కార్మికుల పని భారం విపరీతంగా పెరిగిందని జూనియర్ లైన్మెన్లకు ప్రమోషన్స్ రాక ఇబ్బందులు పడుతున్నారని వర్క్ నాన్స్ ప్రకారం కొత్త పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఆర్టిజన్ కార్మికుల వేతనాలు పెంచి ప్రమోషన్స్ ఇవ్వాలని పిసిరేట్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే.బ్రహ్మచారి మాట్లాడుతూ.. విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నవంబర్ 23న ఢిల్లీలో జరుగు ధర్నాకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని, ఈనెల 16, 17 తేదీలలో భద్రాచలంలో జరుగుతున్న సిఐటి జిల్లా మహాసభలు విద్యుత్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. మహాసభ తీర్మానాలు విద్యుత్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, ఉద్యోగులకి, కార్మికులకి విపరీతమైన పని భారం పెరిగిందని వెంటనే కొత్త పోస్టులు భర్తీ చేయాలని, ఆర్టిజన్ కార్మికులకు పిఆర్సి లో వేతనాలు పెంచాలని, పర్సనల్ పేని బేసిక్పేలో కలపాలని, ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ ఇవ్వాలని, పీస్ రేటు కార్మికులకి కనీస వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని అన్మ్ మ్యాన్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని, సబ్స్టేషన్లలో నలుగురు ఆపరేటర్లు ఒక వాచ్మెనన ఉండే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని ఈ మహాసబ డిమాండ్ చేయడం జరిగింది. విద్యుత్ ప్రవేటీకరణ వ్యతిరేకంగా ఈనెల 23న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని కార్మికులందరూ జయప్రదం చేయాలని కోరుతున్నాము. ఈ మహాసభలలో జిల్లా కార్యదర్శి బొల్లి వెంకటరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టే వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు కూనరాజు శ్రీనివాస్, కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి పులి గణేష్ బాబు, అధ్యక్షులు జి.వెంకన్న, భద్రాచలం నాయకులు జి.సీతారాములు, పి.శ్రీనివాస్, బి.రమేష్, బి.శంకర్, టి.సురేష్, ఇంకా జిల్లాలోని కార్మికులందరూ కూడా పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా కొలగాని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బొల్లి వెంకటరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్గా కొట్టే వెంకటేశ్వర్లు, కోశాధికారిగా కూనరాజు శ్రీనివాస్ ఎన్నిక కావడం జరిగింది.

# చేయూత ట్రస్ట్ ఆర్థిక సహాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని మోరంపల్లి బంజరు గ్రామంలో పి.సత్యనారాయణ(సతీష్)కు పక్షవాతం రావడంతో మెరుగైన వైద్యం కోసం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ ఆదివారం రూ.5వేలు ఆర్థిక సాయం చేశారు. సతీష్కు అండగా నిలబడేందుకు చేయూత ట్రస్ట్ ముందుకు రావడం సంతోషం అన్నారు. ఇటీవల 20 రోజుల క్రితం కాలు చేయి పడిపోయి పక్షవాతం రావడంతో పలు హాస్పిటల్లో వైద్యం అందిస్తూ ఉన్న తరుణంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. అతి నిరుపేద కుటుంబం కాబట్టి మెరుగైన వైద్యం కోసం దాతలు కోసం ఎదురుచూస్తున్న తరుణంలో చేయూత ట్రస్ట్ దృష్టికి రావడంతో వెంటనే ఆర్థిక సాయం బాధితుడి భార్య స్పందనకు ఈ ఆర్థిఖ సహాయం అందజేశారు. చేయూత ట్రస్ట్ లాగే మరి కొంతమంది మానవత్వంతో ఆదుకోవాలని ట్రస్ట్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో చేయూత ట్రస్ట్ వైస్ చైర్మన్ కె.నాగిరెడ్డి, సెక్రెటరీ జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సభ్యులు మూల లక్ష్మిరెడ్డి, హానీఫ్, గాదినర్సి రెడ్డి, సెనగ మల్లేష్, బర్ల జోష్, గంటా మస్తాన్ బాబు, కామిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలానికి నిధుల వరద

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలంలోని ఎన్నో ఏళ్ళ తరబడి పెండింగ్ లో ఉన్న పనులను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కృషితో పూర్తి అవుతున్నాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్ళి సమస్యల పరిష్కరానికి కృషి చేసిన రేగా కాంతారావుకు బూర్గంపహాడ్ మండలానికి గిరిజన సంక్షేమ శాఖ నుండి రూ.4.80 కోట్లతో రహదారులు నిర్మాణానికి నిధులు కేటాయించినందుకు గాను బూర్గంపహాడ్ మండల ప్రజానీకం తరుపన బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.




## ఉచిత మెగావైద్యశిబిరం విజయవంతం



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని జాబిల్లి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో తల్లి, పిల్లల ఉచిత మెగా వైద్యశిభిరాన్ని ఆదివారం ఏజెన్సీ గ్రామాల్లో నిర్వహించారు. ప్రసూతి వైద్యనిపుణులు డా.బేబి భార్గవి, చిన్నపిల్లల వైద్యనిపుణులు డా.సుమన్ప్రవీన్లు 500ల మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిభిరంలో ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టీ సెల్ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్గా సోడి చలపతి



భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తదూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్గా సోడి చలపతిని నియమించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో చర్ల మండలం పులిగుండాల గ్రామ సర్పంచ్ సోడి చలపతి కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేసున్నందున పార్టీ అభివృద్ధి దృష్ట్యా సోడి చలపతిని భద్రాద్రి ఎస్టీ సెల్ వైస్ చైర్మన్గా నియమించి ఉత్తర్వులు జారీ చేసిన శాసనసభ్యులు పొదెం వీరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరేళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంధాలయ చైర్మన్ భోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగసతీష్, తోటమల్ల సంగీతరావు, కానుబుది దేవా, ఉబ్బ వేణు, సరేళ్ళ వెంకటేష్, వెంకటేశ్వరరెడ్డి, రంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండలంలోని కృష్ణ సాగర్ గ్రామంలో జాతీయ మాలమహానాడు బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ పిల్లి రవివర్మ ఆధ్వర్యంలో ఆదివారం నాడు నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు బూర్గంపహాడ్ మండల అధ్యక్షుడు పిల్లి రవివర్మ మాట్లాడుతూ.. నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి సహకరించిన దాతలు జయరాజు ఫాదర్, బి.సునీల్, ఆర్ఎంపి గోవింద్, ఎస్కే.యాకోబ్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల ఉప్పలయ్య, జయరాజు, వెంకటేశ్వర్లు, రాజు, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో వీధి కుక్కల బెడద

## అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆవేదన

*బోనకల్, నవంబర్ 13, ప్రభాతవార్త :*

వీధి కుక్కలు స్వైర విహారం మండల కేంద్రంలో రోజురోజుకు ఎక్కువౌతుంది. గ్రామంలో గుంపులు గుంపులుగా తిరుగుతూ దాడికి పాల్పడుతున్నాయి. కుక్కల దాడిలో గాయపడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. వీధి కుక్కల దాడికి పాల్పడిన వారిలోచిన్నపిల్లలే ఎక్కువగా ఉంటున్నారు. కుక్కల బెడద తగ్గించేందుకు వాటికి సంతాన నిరోధక శస్త్రచికిత్స చేయడం, వ్యాధి నిరోధక టీకా వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా ఎక్కడా అమలైన దాఖలాలు లేవు. వీధి కుక్కల సంఖ్యపై అధికారులు వద్ద సరైన లెక్కల్లేవు. కుక్కలు 8 నెలల వయస్సులోనే సంతానోత్పత్తి శక్తి కలిగి ఉండడం, ఏడాదికి 2పర్యాయాలు సంతానోత్పత్తి చేసే అవకాశం ఉండడంతో వీటి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. ఒక కుక్క ఏడాదిలో 40కి పైగా పిల్లలకు జన్మనిస్తుంది. వెటర్నరీ విభాగం అదికారులు శునకాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు



పేర్కొంటున్నప్పటికి ప్రజలకు కుక్క కాట్లు తప్పడం లేదు. గ్రామాల్లో కుక్కలకు టీకా వేయడం, సంతాన నిరోధక శక్తి చికిత్స చేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నప్పటికీ ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదు. ఫలితంగా ప్రజలు కుక్కకాటుతో రేబిస్ వ్యాధి బారిన పడుతున్నారు.

**- వాహనాల వెంట సైతం....**

గ్రామాల్లో రాత్రివేళ కుక్కల బెడద అధికంగా ఉండి వాహనాలపై ప్రయాణించే సమయంలో వెంట పడుతున్నాయి. దీంతో వాహనదారులు కిందపడి గాయాలపాలైన ఘటనలు చాలా ఉన్నాయి. ద్విచక్ర వాహనదారుల వెంట వెంబడించి ప్రమాదాలకు గురౌతున్నారు. రోడ్డుపై పిల్లలు కనిపిసేనత వెంటపడి తరుముతున్నాయి. రోడ్డులో స్కూల్ వదిలిన సమయంలో పిల్లలు నడుచుకుంటూ వెలుతున్న సమయంలో విద్యార్థులపై కుక్కలు దాడులు చేస్తున్నాయి. ఈ కుక్కల దాడిలో విద్యార్థులకు గాయాలౌతున్నాయి. ఇలాంటి సంఘటనతో స్దానికులు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ప్రజలు మండిపడుతున్నారు. కుక్కల దాడిలో గాయపడిన వారు ప్రతినిత్యం హాస్పిటల్‌కు రావడం పరిపాటిగా మారింది. వీధి కుక్కలు కరవడంతో గాయాల భారిన పడినవారు చాలా మంది ఉన్నారు. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు స్పందించి వీధి కుక్కల బెడద లేకుండా ప్రజలు ఎవ్వరు వీధి కుక్కల కాటుకు గురికాకుండా చూడాలని వేడుకుంటున్నారు.

## ప్రజాస్వామ్య పునాదులు కాపాడేందుకే భారత్ జూడో యాత్ర: భట్టి

*ఎర్రుపాలెం, నవంబర్ 13, ప్రభాతవార్త*

మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో ఆదివారం విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... దేశం కోసం ప్రజాస్వామ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని ఆయన అన్నారు. భారతదేశ ప్రజలు ఒకటిగా నిలిపి తన మన అనే భేదాప్రాయం లేకుండా రాహుల్ గాంధీ జూడో యాత్ర నిలిచిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తెచ్చుకున్న తర్వాత కూడా సమానంగా అభివృద్ధి చెందటం కోసం తెచ్చుకున్న రాష్ట్ర విభజన చట్టంలో బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ రైల్వే కోచ్ జాతీయ ఇరిగేషన్ ప్రాజెక్టు ఇలాంటివి వాటిని హక్కుగా పొందటం జరిగింది. ఇవి సాధించటం కోసం కేంద్రంపై నిలదీసి పోరాటం



చేయకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం కలిగించింది. అన్నదమ్ములుగా నివసించే భారతదేశ జనాభాన్ని విడదీసి మతం పేరుతో ప్రాంతాలు వారీగా బీజేపీ పార్టీ పాలన సాగిస్తుంది. మునుగోడు ఎన్నిక భారత ప్రజాస్వామ్యంపై మాయన మచ్చ ప్రభుత్వ వైఫల్యం ప్రజాస్వామ్య పునాదులు కాపాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ వ్యవస్దలు వైఫల్యం చెందాయని గెలుపు కోటములపై లోతుగా విశ్లేషించి పార్టీ పరంగా చర్యలు ఉంటాయని భట్టి విక్రమార్క అన్నారు. భవిష్యత్తులో ప్రజాస్వామ్యాన్ని లౌకిక వాదాన్ని కాపాడేందుకు వామపక్ష పార్టీలతో మాట్లాడేందుకు పార్టీ పరంగా ప్రయత్నిస్తామన్నారు. భారతీయ జనతా పార్టీకి దేశం సమాజం కంటే అదికారమే ముఖ్యం. రక్తపాతం, అవినీతి పాలన చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ అదికారం కంటే కూడా దేశం సమాజం కోసం దేశంలో అన్ని లౌకికవాద పార్టీలతో కలుపుకొని రాబోయే రోజుల్లో పోరాటం ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు, ఐఎన్టీయు అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, శీలం శ్రీనివాసరావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన మధిర బార్ అసోసియేషన్

*మధిర, నవంబర్ 13, ప్రభాతవార్త :*

మధిరలో శిధిలావస్తకు చేరిన కోర్టు భవన స్దలంలో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతూ హైకోర్టు న్యాయమూర్తులకు వినతిపత్రం ఆదివారం అందజేశారు. ఖమ్మం వచ్చిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కాజా శరత్, జస్టిస్ ముమ్మినేని సుధీర్‌కుమార్, జస్టిస్ భీమపాక నగేష్, హైకోర్టు రిటైర్ట్ జడ్జి రాజశేఖర్‌రెడ్డిలను భార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు, బిల్డింగ్ సాధన సమితి చైర్మన్ కట్ట పూర్ణచంద్రరావు, న్యాయవాధి నంబూరు జనార్దన్‌రావులు కలిసి ఈ మేరకు



వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... కక్షిదారులకు న్యాయవాదులకు, సిబ్బందికి ఇబ్బందికరంగా మారిన ప్రస్తుత చారిత్రక పురాతన కట్టడం రూప్ కురుస్తుండడం ద్వారా భవనం శిధిలావస్దకు చేరిందని, ఈ కారణంతో ప్రస్తుత తాత్కాలికంగా ప్రత్యామ్నాయ భవనంలో పూర్తి విధులు నిర్వహించడం జరుగుతుందని, దీనిని తక్షణమే వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా మరమ్మత్తులు నిర్వహించడంతో పాటు మధిరకు మంజూరైన నూతన భవన నిర్మాణం పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని వారు ఈ సందర్బంగా న్యాయమూర్తులకు విన్నవించారు. అసోసియేషన్ ఇచ్చిన విన్నపాన్ని సానుకూలంగా స్పందించిన న్యాయమూర్తులు సమస్య పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## మధిర, ఎర్రుపాలెంలో పొంగులేటి పర్యటన

*మధిర, నవంబర్ 13, ప్రభాతవార్త :*

మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మధిర,ఎర్రుపాలెం మండలాల్లో ఆదివారం పర్యటించారు. పట్టణంలో ఇటీవల మృతి చెందిన ఠాగూర్ విద్యాలయం వ్యవస్దాప కులు యన్నం సుంకిరెడ్డి దశదినకర్మకు హాజరైన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.



అనంతరం కరీం కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆత్కూరు గ్రామంలోని మామిడ తోటలో జరిగిన పద్మశాలీల వనభోజన కార్యక్రమంకు హాజరైయ్యారు. మధిర పట్టణంలో మైలవరం వీరభద్రరావు కుటుంబంలో జరిగిన అన్నప్రాసన్న వేడుకకు, తక్కలపాడు గ్రామంలో మాజీ ఎంపీటీసీ శీలం అక్కమ్మ కుటుంబంలో జరిగిన అన్నప్రాసన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, తెరాస నాయకులు డా॥ కోట రాంబాబు, ఐలూరు వెంకటేశ్వర్‌రెడ్డి, బొమ్మెర రామ్మూర్తి, మొండితోక సుధాకర్‌రెడ్డి, కటికల సీతారామరెడ్డి, దేవిశెట్టి రంగా, ఎర్రుపాలెం శీలం కవిత, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, చావలి రామరాజు, శీలం వీరవెంకటరెడ్డి, అక్కినపల్లి నాగేశ్వరరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.




## కిడ్నీ బాధిత విద్యార్థినికి రూ. 5వేలు సాయం



*బోనకల్, నవంబర్ 13, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని రాయన్నపేట గ్రామానికి చెందిన కిడ్నీ బాధిత విద్యార్ధిని తోటపల్లి రమ్యకు బతినతనేని చారిట్రబుల్ ట్రస్ట్ రూ. 5వేలు ఆర్ధిక సాయం ఆదివారం అందజేశారు. ఈ ఆర్ధిక సహాయాన్ని ట్రస్ట్ సభ్యులు తోము రోషన్‌కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి ఏలూరు పూర్ణచంద్, తోటపల్లి ఆనందరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, వల్లబోయిన వీరభద్రం, తోటపల్లి కొండలరావు, మరీదు, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తారక రామారావు విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ

*బోనకల్, నవంబర్ 13, ప్రభాతవార్త :*

బోనకల్ మండలం చొప్పకట్ల పాలెంలో నందమూరి తారకరామా రావు విగ్రహ ప్రతిష్ట, భూమి పూజ ఆదివారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధిర నియోజక వర్గ ఇన్‌చార్జీ డా॥ వాసిరెడ్డి రామనధంలచే భూమి పూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల



అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు, రూరల్ అధ్యక్షులు మార్నీడు పుల్లారావు, సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బోజెడ్ల అప్పారావు, రైతు జిల్లా అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ, మండల కార్యదర్శి మరీదు బరకయ్య, రాష్ట్ర గిరిజన సంఘ కార్యదర్శి బాణోత్ శివలానాయక్, మండల ఉపాధ్యక్షులు బంధం రంగయ్య, చొప్పకట్లపాలెం గ్రామ అధ్యక్షుడు ఏసుపోగు నాగేశ్వరరావు, కార్యదర్శి మండెపూడి మోహన్‌రావు, తెలుగు యువత నాయకులు మండెపూడి గోర్కె, మండల నాయకులు తూము పురుషోత్తం, తోటకూర వెంకటేశ్వం ˇరావు, సంద్ర ప్రసాద్, భద్రయ్య, ఈవ్వరయ్య, మధార్ సాహెబ్, నంజాల కోటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, అన్న అభిమానులు, బొగ్గవరపు సోమయ్య, శ్రీశైలం, బొగ్గవరపు రామచంద్రయ్య, కొమ్మినేని వెంకటేశ్వర్లు, పాల్గొని విజయవంతం చేశారు.

## గీత కార్మిక సంఘం సమావేశం

*బోనకల్, నవంబర్ 13, ప్రభాతవార్త :*

ఆళ్ళపాడు గ్రామంలో గీత కార్మిక సంఘ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు కందుల సత్యం మాట్లాడుతూ.... గీత కార్మికులపై ప్రభుత్వం వివక్ష చూపుతుందని, ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా గీత కార్మికులను ఓట్ల కోసం మాత్రమే చూస్తున్నారని, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి గ్రామ పంచాయితీకి 5ఎకరాల భూమి ఇచ్చి తాటి, ఈత పెంచడానికి ఇస్తానని ఇంతవరకు దానిని గీత కార్మికుల రుణాలు మంజూరులో జాప్యం జరుగుతుంది. గీత కార్మికులకు చనిపోయిన తర్వాత ప్రమాద భీమా కూడా లేటుగా అందుతావుంది. గీత కార్మిక సొసైటీ సభ్యులందరికి బైకులు మంజూరు చేస్తామని, ఇంత వరకు దాని ఊసే లేదు. గీత కార్మికులకు సబ్సిడీపై తాళ్ళు ఎక్కే యంత్రాలు మంజూరు చేయాలని అర్హత కలిగిన వారందరికీ సభ్యత్వాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం నాయకలు బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందుల పాపారావు, వైస్ ప్రెసిడెంట్ మరీదు రామారావు, వీరంకి తిరుపతిరావు, తోట వెంకన్న, బండి నాగేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు నర్సింగుల నరేష, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు మరీదు రోశయ్య, మంద కృష్ణ, మరీదు వెంకటేశ్వర్లు, మరీదు రాములు తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగ సంకల్ప దీక్షకు మద్దతు తెలిపిన సీపీఐ, బీఎస్పీ నాయకులు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

తెలంగాణ విభిన్న ప్రతిభా వంతుల సంఘం (టీవీపీఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఆటో యూనియన్ అడ్డాలో నిర్వహించనున్న దివ్యాంగ సంకల్ప దీక్ష (నిరాహార దీక్ష)కు బీఎస్పీ ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషాలు ఆదివారం మద్దతు తెలిపారు. దివ్యాంగ హక్కులను కాలరాస్తూ వారి జీవితాలను దుర్భర స్థితిలోనికి కేసీఆర్ ప్రభుత్వం నెట్టివేసిందని, కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత



వారికి ఉన్న ప్రత్యేక శాఖను కూడా నాలుగు శాఖలతో విలీనం చేఇస వారి ఉనికినినే దెబ్బతీసిందని, అన్ని సంక్షేమ పథకాల్లో ఐదుశాతం అమలు చేయాల్సి ఉన్న దానిని కూడా దొంగదారిలో అధికారుల సహాయంతో టీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులే కాచేస్తున్నారని, ఇది చాలా హేయమైన చర్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండపనేని సతీస్, ఖాదర్‌బాబా, మేడి ప్రవీణ్ కుమార్, కళాబాబు రెడ్డి, రమేష్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



# ఈ నెల 16న భద్రాచలంలో కార్మిక ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయండి

*చండ్రుగొండ, నవంబర్ 13 - ప్రభాతవార్త:*



ఈ నెల 16వ తేదీన భద్రాచలంలో జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి రామడుగు వెంకటాచారీ పిలుపునిచ్చారు. ఈ నెల 16,17 తేదీల్లో సీఐటీయూ జిల్లా మహాసభలు జరగనున్నాయని, వాటికి సంబంధించిన పోస్టర్లను సీపీఎ ంకార్యాలయంలో ఆవిష్కరించారు. అసంఘటిత కార్మికులు స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం ప్రరభుత్వ రంగ సంస్థ పరిరక్షణ కోసం జరిగే కార్మిక ప్రదర్శన బహిరంగ సభను మహాసేభలను జయప్రదం చేయాలని అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిబాబు, పాలడుగు భాస్కర్, ఏజే రమేష్, మధు, పద్మ, బ్రహ్మాచారీలు పాల్గొని ప్రసంగిస్తారనార్నరు. నాయకులు నాగుల్‌మీరా, విప్పర్లపెద్ద వెంకటేశ్వర్లు, నజీర్, మిర్యాల మోహన్‌రావు, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# వాటర్‌ట్యాంకు పనులు పరిశీలన

*చుంచుపల్లి, నవంబర్ 13 - ప్రభాతవార్త:*



రామవరం 2 ఇంక్లైన్ పంచాయతీలో ఈద్గాలో నమాజ్, చనిపోయిన వారిని ఖననం చేయడానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం కోసం ఇద్దరు దాతలు మైనుద్దీన్, ముంతాజ్‌లు తలపెట్టిన వాటర్‌ట్యాంకు నిర్మాణ పనులను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పరిశీలించారు. వారిని అభినందించారు. మనిషి పుట్టినప్పుడు గిట్టక మానడు అనే సామెత మనందరికీ తెలుసు, ఖురాన్‌లో తెలిపిన విధంగా ఎంత వారైనా చనిపోవాల్సిందేనని, ఇక్కడకు రావాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్, అబ్దుల్ సత్తార్, మైనుద్దీన్, ఎండీ మజీద్, సేకినాల సమ్మయ్య, జానీ పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక వన సమారాధన

*చుంచుపల్లి, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

కార్తీక మాసం సందర్భంగా కమ్మవారి కార్తీక మాస వనసమారాధన



మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. జిల్లా కేంద్రం సమీపంలోని లక్ష్మీదేవిపల్లిలో ఉన్న మామిడితోటలో ఈ వేడుకలు జరిగాయి. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ చిన్ని, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావులు పాల్గొని మాట్లాడారు. వనసమారాధన వల్ల కాపు కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం పెరిగి ఒకరి గురించి మరొకరు తెలుసుకునే వీలుంటుందన్నారు. మహిళలు, చిన్నారులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# గుడుంబా శ్రీకాంత్‌పై రౌడీషీట్

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 13 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం డీఎస్పీ వెంకటేశ్వరబాబు ఆదేశాలపై కొత్తగూడెం పట్టణం కూలీలైన్‌కు చెందిన అలవాటు పడిన నేరస్తుడు మిర్యాల శ్రీకాంత్ అలియాస్ గుడుంబా శ్రీకాంత్ (22)పై కొత్తగూడెం 3వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో రౌడీషీట్ నమోదు అయింది. ఇతడు 3 టౌన్ పీఎస్ పరిధిలో 10 కొట్లాట కేసులు, లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కొట్లాట కేసులు ముద్దాయిగా ఉన్నాయి. అలాగే ఇటీవల అక్రమ ఆయుధాలు కలిగి ఉన్న కేసులో కూడా ముద్దాయిగా ఇటీవలే అరెస్టు అయి జేలుకు పంపబడ్డాడు. ఇంకా పట్టణంలో ఎవరు రౌడీ కార్యక్రమాలకు, హత్యలు, హత్యాయత్నాలు, ఇతర గొడవలకు పాల్పడినా, భూ ఆక్రమణ కేసుల్లో పాల్గొనినా 2 అంతకంటే ఎక్కువ కేసులున్న వ్యక్తులను గుర్తించి వారిపై రౌడీషీట్‌లు తెరుస్తామన్నారు

# కోదండ రామాలయంలో అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే

*సుజాతనగర్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*



మండలంలోని వేపలగడ్డ గ్రామంలో కోదండ రామాలయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని పూజలు చేసి అన్నదాన కార్యమ్రాన్ని ప్రారంభించారు. అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని, ప్రజా సమస్యలు తెలుసుకొని, ప్రజలకు సేవ చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సుజాతనగర్ మండల పార్టీ అధ్యక్షుడు లింగం పిచ్చిరెడ్డి, లావుడ్యా సత్యనారాయణ, శ్యాంరెడ్డి, బాల్‌రెడ్డి, జయరాంరెడ్డి, గాజుల సీతారామయ్య, బోడ హరి, హర్ష, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. .

# కార్మిక వాడలో పర్యటించిన బీజేపీ నాయకులు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్‌కార్మిక వాడలో బీజేపీ నాయకులు పర్యటించారు. శనివారం రామగుండంలో జరిగగి కార్యక్రమంలో ప్రధానమంత్రి సింగరేణిని ప్రైవేట్ పరం కానివ్వమని ప్రకటించడంపై కార్యకర్తలు, కార్మికులు సంబురాలు చేకున్నారు. కార్మిక వాడల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ చిన్ని, బీఎంఎస్ ఉపాధ్యక్షుడు మొగిలిపాక రవిలు పర్యటించారు. కార్మికులతో మాట్లాడారు. మోడీ ప్రకటించిన విషాలను వివరించారు. ఈ కార్యక్మమంలో ఓబీసీజిల్లా ఉపాధ్యక్షుడు బుర్గుల రవిగౌడ్, దామర గట్టయ్య,బడే రమేష్ రాజు



యాదవ్, బీఎంఎస్ నాయకులు కుమారస్వామి, రవి, నరసింహారావు, సత్యనారాయణ,అల్లి వినయ్, మడ్డి రాజేందర్ గౌడ్, ఏలియా, మహిళా అధ్యక్షురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఏఐఎస్‌కు సన్మానం

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*



రిటర్డ్ ఐఏఎస్ ఆకునరూరి మురళిని జిల్లా మాల వమానాడు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగూడెం వచ్చిన ఆయనను వారు కలిసి సన్మానించారు. మురళీసార్ ఐడియాలజీ భవిష్యత్తులో తను ఏ విధంగా ముందుకు వెళ్లాలి అనుకునే అంఫశాలపై చర్చించారు. అదే విధంగా జిల్లాలో మాలమహానాడు ఏ విధమైనటువంటి కార్యాచరణ కొనసాగుతుందో వివరించారు. ఈ కార్యక్రమంలో పూల రవీందర్, అశోక్, వజ్రమ్మ, కల్పన, గుడివాడ రాము, పగిడిపల్లి శ్రీకాంత్, రవి కిరణ్, సురేష్, జట్టి మోహన్, కార్తీక్, నారాయణ, విజయ్, సుందర్‌పాల్ పాల్గొన్నారు.

# వన సమారాధనలో ఆనందం పంచుకున్న ఆర్యవైశ్యులు

*చండ్రుగొండ, నవంబర్ 13 - ప్రభాతవార్త:*



మండలంలోని సీతాయిగూడెం మామిడితోటలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వరర్యంలో వనసమారాధన, సామూహిక భోజనాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. చండ్రుగొండ గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులంతా సామూహికంగా భోజనాలు చేసి చిన్నారుల ఆటపాటలతో వన సమారాధన చోటు చేసుకుంది. ఈ సందర్భంగా మహిళలు ఆనందంతో గడిపారు. ఏడాదికి ఒకసారి జరిగే ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులంతా హాజరై సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పసుమర్తి శేషగిరిరావు, దారా వెంకటేశ్వరరావు, పసుమర్తి క్రిష్ణకిషోర్, సంకా కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మలింగేశ్వర స్వామి ఆలయంలో మహన్యాసపూర్వక రుద్రాభిషేకం

పాల్వంచ, నవంబర్ 13 - ప్రభాతవార్త:



పాల్వంచలోని చింతలచెర్వు కట్టపై ఉన్న శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆరుద్ర నక్షత్ర తిధిని పురస్కరించుకొని ఆదివారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం పాశుపత మృత్యుంజయ హోమం ఆలయ పూజారి జితేందర్ ధర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మచ్చ శ్రీనివాస్‌రావు, ఎల్లావుల కోటేశ్వరరావు, మచ్చా నాగార్జున, నిమ్మగడ్డ రమణ; మేకల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎంసీహెచ్‌పీ పోస్టుల కోసం తుది మెరిట్ జాబితా విడుదల

కొత్తగూడెం, నవంబర్ 13 - ప్రభాతవార్త:

జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంసీహెచ్‌పీ పోస్టుల భర్తీ ప్రక్రియలో భాగంగా తుది మెరిట్ జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్లు డీఎంహెచ్‌వో దయానందస్వామి తెలిపారు. ర్హత గల అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని, ఈ అభ్యర్థులకు 14వ తేదీన 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ ఉంటుందని, రోస్టర్ విధానంలో అభ్యర్థులకు ఒరిజినల్ సర్టిపికెట్లను పరిశ్శలించిన అనంతరం ఎంపికైన వారికి నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని, అభ్యర్థులు సోమవారం ఉదయం 10.30 గంటలకు అర్హులైన అభ్యర్థులు తమ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని జిల్లా కార్యాలయానికి రావాలని కోరారు.

## శ్రీ సీతారామాలయ భజన మందిరానికి రూ.51 వేలు వితరణ

పాల్వంచ, నవంబర్ 13 - ప్రభాతవార్త:

మున్సిపాలిటీలోని శాస్త్రీరోడ్‌లో ఉన్న శ్రీ సీతారామాలయ భజన మదిరంలో అంతర్గత పనుల నిర్మాణం కోసం డెన్మార్క్‌లో ఉద్యోగం చేస్తున్న పాల్వంచ వాసి జువాజీ బ్రహ్మకిషోర్ - విజేత దంపతులు రూ.51,116లు విరాళంగా అందించారు. గుడి నిర్మాణం సమయంలో డెన్మార్క్‌లో జాబ్ అనుకున్నట్లు అనుకున్న విధంగా వచ్చినట్లైతే ఇస్తానని మొక్కుకొని తన కోరిక తీరిన వెంటనే ఇప్పుడు తీసుకొని వచ్చి స్వామివారి గుడి పనుల నిమిత్తం ఈ విరాళం అందజేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జువాజీ సుభాష్ చంద్రబోస్ శారద దంపతులు, చలువాది ప్రకాష్, ఆలయ వేద పండితులు గోపాల రామకృష్ణాచార్యులు, సిబ్బంది కాశీ, శివ పాల్గొన్నారు.

## చిన్నారిని పరామర్శించిన హెల్త్ డైరెక్టర్

సుజాతనగర్, నవంబర్ 13:



కొత్తగూడెం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోడా హరినాయక్ కుమార్తె ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న హెల్త్ డైరెక్టర్ ఆపరేషన్ చేయించి ఆదుకున్నారు. చిన్నారి కోలుకొన ఇంటికి వచ్చిన సందర్భంగా హెల్త్ డైరెక్టర్ ఆ చిన్నారిని పరామర్శించారు. ఈ సందర్భంగా హెల్త్ డైరెక్టర్‌ను సన్మానించారు.




## పాత పాల్వంచలో అయ్యప్పస్వామి పడిపూజ

పాల్వంచ, నవంబర్ 13 - ప్రభాతవార్త:



పాత పాల్వంచలో కేటీపీఎస్ ఉద్యోగి ధర్మరాజుల శ్రీనివాసరావు స్వామి ఆధ్వర్యంలో ఆదివారం అయ్యప్ప స్వామి పడిపూజను నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమం అనంతరంజరిగిన భజన, అన్న సంతర్పణ కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మరాజుల నాగేశ్వరరావు, బేతంశెట్టి విజయ్‌స్వామి, రామగిరి రవి, చినన పండు, మల్లెల నాగేందర్ స్వామి, బీవీఆర్ స్వామి, కేశవబోయిన కోటి స్వామి, అయోధ్య స్వామి, చెరుకు అశోక్ స్వామి, కందుకూరు శ్రీను స్వామి, సోమయ్యలు పాల్గొన్నారు.

## శ్రీముత్యాలమ్మ జాతరను విజయవంతం చేయండి

**-మాఘమాసంలో అమ్మవారి 22వ జాతర**

**-గ్రామసభలో వెల్లడించిన ఆలయ చైర్మన్ గణేష్‌రెడ్డి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతరను విజయవంతం చేయాలని ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేశారు. దేవాలయ ప్రాంగణంలో ఆదివారం గ్రామసభను నిర్వహించి 22వ జాతర తేదీలను ఆయన ప్రకటించారు. 2023 ఫిబ్రవరి 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు 9 రోజుల పాటు ముత్యాలమ్మవారి 22వ జాతరను నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయం తీసుకుందని దీనికి గ్రామసభ ఆమోదం కూడా తెలపడంతో జాతర విజయవంతం చేయడానికి భక్తులు దేవాలయానికి సహకరించాలని ఆయన కోరారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మాఘమాసంలో అమ్మవారి జాతర 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతుందని ఈ 9 రోజులు ప్రతి రోజు అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, 9 రోజుల పాటు ఆలయం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ 9 రోజుల పాటు నిర్వహించే జాతరలో మూడవ రోజు, 6వ రోజు, 9వ రోజు మూడు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తామని, జాతర చివరి రోజున విచిత్ర వేషధా రణాలు, డప్పు వాయిద్యాలు, మేళ తాళాలు, బాణాసంచా తదితర కార్యక్రమాలతో అమ్మవారి గరగలు (ప్రతి రూపాలు) ఊరేగింపుగా వెళ్ళి గ్రామ పురవీధులలో ఇంటింటికి వెళ్ళి భక్తులు



ఇచ్చే హారతులను, ప్రసాదాలను స్వీకరి స్తామని, ఈ జాతర విజయవంతం చేయడానికి భక్తులు అన్నివిధాలా సహ కరించాలని, ధనరూపేణా కానీ, ధాన్యరూపేణ కానీ, వస్తు రూపేణా కానీ తమ మొక్కుబడులను చెల్లించి దేవాల యానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అమ్మవారి జాతరను ప్రతిష్టా త్మకంగా నిర్వ హించేందుకు ఏర్పా ట్లును చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ స్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అన్నదానం

పాల్వంచ టౌన్, నవంబర్ 13 - ప్రభాతవార్త:



పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసకాలనీలో ఉన్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మట్ట సురేందర్‌రెడ్డి లక్ష్మి దంపతులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేశారు. సుమారు 2 వేల మందికి పైగా భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సర్పంచే భూ కబ్జాదారుడు...!

**- సర్పంచ్ అనుమతితోనే నిర్మాణాలు.. జరుగుతున్నాయంటే కబ్జాదారులు**

**- నోటీసులు ఇచ్చినా వినిపించుకోవడం లేదు**

**- రాత్రికి రాత్రే నిర్మాణాలు**

లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 13 - ప్రభాతవార్త:



ప్రస్తుత తరుణంలో అత్యంత విలువైనది భూమి.... అయితే ఆ భూమి మన వద్ద లేకపోతే పక్కన ఉన్న భూమిని దర్జాగా కబ్జా చేసుకుంటున్నారు. అది ప్రభుత్వ భూమి అయినా.. ప్రైవేట్ భూమి అయినా కానీ అధికారం ఉందనే అహంతో ఏం చేసినా చెల్లుతుందని అనుకుంటున్నాడో ఏమో కానీ పంచాయతీలో ఉన్న భూములన్నీ ఆయన చేతిలో కబ్జా అవుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. కబ్జా చేసేది ఎవరో కాదు.. ఏకంగా పంచాయతీ సర్పంచే కబ్జాలకు పాల్పడుతున్నాడు... ఈ విషయం వింటేనే విడ్డూరంగా ఉంది కదూ.. కంచే చేనును మేసిన చందంగా ఉంది సర్పంచ్ వ్యవహారం. పంచాయతీలో ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు, రైతుల భూములు ఎన్ని ఉన్నాయనే వివరాలన్నీ సర్పంచ్‌కు తెలుసు. అందుకనే అతను దర్జాగా కబ్జాలకు పాల్పడుతూ అక్రమంగా సంపాదించుకుంటున్నారని పంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- పట్టించుకోని అధికార యంత్రాంగం**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేషగిరినగర్ పంచాయతీలో సర్పంచ్ సాక్షిగా నడిరోడ్డు పక్కన బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న)' భూమి కబ్జాకి గురవుతోంది. కొత్తగూడెం పట్టణ శివారులో ఉన్న శేషగిరినగర్ కాలనీ మొదటి లైన్‌లో సింగరేని పంప్‌హౌస్ పక్కన స్థలాన్ని కొందరు అపరిచితులు కబ్జా చేశారు. ప్రస్తుతం అక్కడ కమర్షియల్ షటర్‌తో వ్యాపార సముదాయానికి నిర్మాణం జరుపుతున్నారు. ఎలాంటి పన్ను, ఇంటి నంబర్ లేకుండానే 100 షీట్ల ప్రతిపాద వచ్చిన రోడ్డు పక్కన భూ కబ్జా చేసి, కమర్షియల్ కట్టడ నిర్మాణం చేయడం పట్ల సంబంధిత అధికారులు సైతం నోరు మెదకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఈ విషయంపైకలెక్టర్ స్పందించి సంబంధిత అధికారుల ద్వారా నివేదిక పొందాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- నోటీసులు ఇచ్చినా వినిపించుకోవడం లేదు...**



మండలంలోని శేషగిరినగర్ పంచాయతీలో సింగరేణి పంప్‌హౌస్ పక్కన కబ్జాకి గురైన భూమిలో కట్టడాన్ని కూల్చమంటూ ఆదేశాలు జారీ చేశారు. కానీ అక్కడి కొందరు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని సంబంధిత అధికారులకు ఆమ్యామ్యాలు ముట్టజెప్పినట్లు ప్రచారం చేసుకుంటూ కబ్జాలో కట్టడాన్ని మళ్లీ మొదలు పెట్టాడు. నిర్మాణం జరిగే సమయంలోనే పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. నిర్మాణాన్ని వెంటనే ఆపివేయాలని నోటీసులు అంటించారు. సర్పంచే తమ వెంట ఉండి నిర్మాణాలు చేయిస్తున్నారని, అధికారులకు తాము ముడుపులు ఇస్తున్నామంటూ వారు బాహాటంగానే చెప్పడం మరీ విడ్డూరంగా ఉంది. అయితే జిల్లా కలెక్టర్ స్పందించి ప్రభుత్వ భూమి ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, ఇందుకు సహకరిస్తున్న మండల అధికారులను సస్పెండ్ పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# రాఘవపై నగర బహిష్కరణతో పాటు రౌడీషీట్ ఓపెన్ చేయాలి

**- అధికారులను బెదిరించి భూ కబ్జాలకు పాల్పడుతున్న రాఘవ**
**- విలేఖరుల సమావేశంలో టీఆర్ఎస్ నాయకుడు గంగాధర్ వెల్లడి**

*పాల్వంచ రూరల్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి పంచాయతీలో బెయిల్‌పై వచ్చి అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ భూ కబ్జాలు చేస్తున్న రాఘవపై నగర బహిష్కరణ చేయాలని, పోలీసులు రౌడీషీట్ ఓపెన్ చేయాలని టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రముఖ న్యాయవాది అయితా గంగాధర్ డిమాండ్ చేశారు. ఆదివారం



పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పాత పాల్వంచలోని మండిగ రామకృష్ణ కుటుంబం ఆతన్మత్య చేసుకోవడానికి ప్రముఖ కారకుడైన రాఘవేందర్‌రావు బెయిల్‌పై వచ్చి తండ్రి అధాకారాన్ని అడ్డుపెట్టుకొని తిరిగి షాడో ఎమ్మెల్యేగా అరాచకాలకు పాల్పడుతన్నారని ఆరోపించారు. లక్ష్మీదేవిపల్లి సర్వే నంబర్ 1లో భూకబ్జాలపై ఆటల పోటీల పేరుతో ఆ పక్కనే వందలాది మంది కార్యకర్తలతో ర్యాలీ తీసి అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడని అన్నారు. ఇప్పటికే 14 కేసులున్న రాఘవపై పోలీసులు రౌడీషీట్‌ను ఎందుకు ఓపెన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు, స్థానిక మండలాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యమని అన్నారు. కేటీఆర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తా మన్నారు. ఈ కార్యక్రమంలో జమ్ముల శేఖర్, వెలిశెట్టి రాజేష్, మడిపల్లి రమేష్, రాపోలు ఆనంద్, నూకల అఖిల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు భక్తాంజనేయ స్వామి ఆలయంలో కార్తీక సమారాధన

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:*



కార్తీక మాస పూజా విధుల్లో కార్తీక వనభోజనాలకు విశేషమైన ప్రాముఖ్యత కలదు. కార్తీక మాసంలో వనభోజనం ఆచరించడం ఆద్యాత్మిక, సామాజిక భావనలను పెంచుతుంది. ముక్తికే కాదు సమైక్యతకు చక్కని ఆహ్లాదకర వాతావరణనానికి తోడ్పడుతుంది. వనభోజనం అంటే పచ్చని ఆకుల మధ్య ప్రకృతిలో మమేకమై ప్రకృతికి నివేదించే అందరూ కలిసి ఆనందంగా ఆరగించడం. అలాంటి కార్తీక మాస వన సమారాధణను పట్టణ సమీప వెంకమ్మ చెరువు గట్టుమీద వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రతీ ఏడాది ఎంతో ప్రతిష్ఠాత్మకంగా కులాలకు అతీతంగా భక్తుల సమన్వయ సహకారాలతో నిర్వహిస్తున్నారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాదిగా సకల జనులు తరలివచ్చి కార్తీక సమారాధనలో పాల్గొంటారు. ఓ వైపు పచ్చటి పొలాల చిరుగాలులు మరోవైపు జల సవ్వడిల మధ్య భక్తాంజనేయ స్వామి వారి సన్నిధిలో వైభవోపేతంగా స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపి అన్నసమారాధన నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలో మంగళవారం(15వ తేదీ) రోజున నిర్వహించేందుకు నిర్వహన కమిటీ అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆలయ కమిటీ కోరింది.

## ఎన్‌హెచ్ఆర్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చంద్రమౌళి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైం, యాంటీ కరప్షన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కండే చంద్రమౌళిని నియమిస్తున్నట్లు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మాడిశెట్టి సామేలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం నాడు నియామక పత్రాన్ని అందించారు. సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు.

## సీపీఎం నుంచి యర్రగాని బహిష్కరణ

*చుంచుపల్లి, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

సీపీఎం పార్టీ నుంచి యర్రగాని కృష్ణయ్యను బహిష్కరిస్తున్నట్లు సీపీఎం కొత్తగూడెం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణయ్య చుంచుపల్లి మండలంలో సీసీఎం నాయకుడిగా చెలామణి అవుతూపార్టీని అడ్డుపెట్టుకొని అక్కడ అనేక రకాల భూ దందాలకు పాల్పడుతూ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టి పార్టీ ప్రతిష్టకు నష్టం జరిగే విధంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. గతంలో కూడా ఇలాంటి చర్యలకు పాల్పడితే పార్టీ సభ్యత్వం రద్దు చేశామని అయినా ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని, కమ్యూనిస్టు పార్టీలో వ్యక్తుల కన్న పార్టీ ప్రతిష్ట, సిద్దాంతం ముఖ్యం అని భావించే పార్టీ సీపీఎం అని అన్నారు. కృష్ణయ్యకు సీపీఎంలో ఎలాంటి బాధ్యత లేదని, కనీసం పార్టీ సభ్యత్వం కూడా లేదన్నారు.

## 45 ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 13 - ప్రభాతవార్త:*




స్థానిక రామచంద్ర డిగ్రీ కళాశాలలో 1974-77 సంవత్సరంలో బీఎస్సీ (బీజెడ్‌సీ) చదువుకున్న పూర్వ విద్యార్థులంతా 45 సంవత్సరాల తరువాత ఆదివారం నాడు కలుసుకున్నారు. కొత్తగూడెంలోని సూర్యాప్యాలెస్‌లో జరిగిన ఈ అపూర్వ కలయికలో పాల్గొని తమ పూర్వ విద్యార్థులతో కలిసి సందడి చేశారు. వివిధ సంస్థల్లో తమ సేవలు అందించి ఇప్పుడు వీరంతా ప్రశాంత జీవితం గడుపుతున్నారు. ఇన్ని సంవత్సరాలు కలుసుకున్న వారంతా తమ పిల్లలు, మనుమలు, వారి పిల్లలు ఇలా రెండు మూడు తరాల వారిని చూసి తమ ఫ్యామిలీ లైఫ్ గురించి చర్చించుకున్నారు.

## కృతజ్ఞతార్పణలు భక్తి శ్రద్ధలతో చెల్లించాలి : పద్మారావు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

కృతజ్ఞత అర్పణలు క్రైస్తవ భక్తులు భక్తి శ్రద్ధలతో చెల్లించాలని డోర్నకల్ బిషప్ డాక్టర్ కోడిరెక్కల పద్మారావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం సీఎస్ఐ సెయింట్ అండ్రైస్ చర్చిలో కృతజ్ఞత అర్పణలు పండుగ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని వాక్యోపదేశం చేశారు. దేశంలో ప్రతీ ఏడాది రైతులు చేతికొచ్చిన పంటను ఏ విధంగా మొక్కుబడులుగా చెల్లించుకుంటారో, అదే విధంగా క్రైస్తవులు తమ దశమ భాగాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో ప్రతీ ఏడాది నవంబర్‌లో చర్చిలకు సమర్పించుకుంటారని గుర్తు చేశారు. క్రీస్తు చూపిన మార్గంలోనే ప్రతీ ఒక్కరూ ప్రేమానురాగాలతో, ఆప్యాయంగా ఒకరికొకరు అర్థం చేసుకుంటూ శాంతియుతంగా జీవించాలని సూచించారు. డోర్నకల్ డయాసిస్ స్త్రీలమైత్రీ అధ్యక్షురాలు విజయ్‌కుమారి పద్మారావు, కొత్తగూడెం సీఎస్ఐ సెయింట్ ఆండ్రూస్ పాస్ట్రేట్ చైర్మన్ డాక్టర్ కేవన్ భూషణం, పాస్టర్లు దయామణి, రవిరత్న రాజు, ఏసేపు, దాచి కరుణాకర్, ప్రవీన్‌కుమార్, ఆశీర్వాదం, కమిటీ సభ్యులు జాన్ రవీందర్, సాల్మన్ రాజ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## వన సమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యేమెచ్చా

*దమ్మపేట, నవంబర్ 13 ప్రభాతవార్త:*



దమ్మపేట మండలంలో ఆదివారం జరిగిన కార్తీకమాస వన సమారాధన కార్యక్రమంలలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో జరిగిన గౌడ కులస్థుల కార్తీక మాస సమారాధనలో, నల్లకుంట గ్రామానికి చెందిన శిరిడిసాయిబాబ మందిరం తరపున ఏర్పాటు చేసిన సామూహిక వన సమారాధన కార్యక్రమంలో మెచ్చా పాల్గొన్నారు. ఈ క్రమంలో ఆయన స్వయంగా వడ్డించారు. ఈకార్యక్రమాల్లో జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, తెరాస మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరావు, సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరావు, ఉప సర్పంచ్ దారా యుగంధర్, యార్లగడ్డ బాబు, పగడాల రాంబాబు, అబ్దుల్‌జిన్నా, చిట్టిబాబు, గాజుబోయిన ఏసు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కుటుంబాల్ని విచ్ఛిన్నం చేయవద్దు

**-వందేండ్ల చరిత్ర కలిగిన యాదవులు**
**-స్వార్థ ప్రయోజనాల కోసమే విచ్ఛిన్నం**
**-కులాన్ని అడ్డం పెట్టుకొని పదవులు పొందారు**
**-వన సమారాధనలో రాష్ట్ర వక్తలు హితవు**

*రఘునాథపాలెం, నవంబర్ 13 ప్రభాతవార్త:*

వందేండ్ల చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ మహాసభను నిందించడం స్వార్థ ప్రయోజనాల కోసం విచ్ఛిన్నం చేయటానికి ప్రయత్నించవద్దని రాష్ట్ర యాదవ మహాసభ నేతలు హితవు పలికారు. ఆదివారం జిల్లా యాదవ మహాసభ అధ్యక్షుడు చిలకల వెంకటనర్సయ్య అధ్యక్షతన జిల్లా స్థాయి వన సమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన రాష్ట్ర యువజన అధ్యక్షులు రమేష్ యాదవ్ మాట్లాడుతూ.. కులాన్ని అడ్డం పెట్టుకొని పదవులు పొందినవారు యాదవుల ఐక్యతకు కృషి చేయాలే తప్ప స్వప్రయోజనాలు ఆశించి పటిష్టంగా ఉన్న ఐక్యమత్యాన్ని విడదీయాలనుకోవటం మంచి పద్ధతి కాదన్నారు.పాలు తాగినతల్లి రొమ్మును



గుద్దటంతో సమానమని, పౌరుషానికి మారుపేరైన యాదవులు ఇలాంటి వాటిని ప్రోత్సహించకూడదని హితవు పలికారు. కార్తీక మాసంలో నిర్వహిస్తున్న వన సమారాధన వల్ల సకల బోగ భాగ్య ఆయురారోగ్యాలతో పాటు ధన,ధాన్య, వృత్తి, వ్యాపారాభివృద్ధికి ప్రతి యాదవ సోదరుడు కలిసి కట్టుగా ఉండాలని సూచించారు. జిల్లాలో వివిధ హోదాలు, పదవుల్లో ఉన్నవారు ఆత్మ విమర్శ చేసుకొని యాదవుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పరంగా సంక్రమించిన వాటి ద్వారా సక్రమ మార్గంలో నడవాలి తప్ప వక్రమార్గంలో వెళ్లటం ఎంత మాత్రం మంచిదికాదన్నారు.యాదవులకు



రాజ్యాధికారం రావాలంటే ముందుగా ఒకే తాటిపై నిలబడాలని, దేశ, రాష్ట్రస్థాయిలో ఎంతో మంది మేదావులు అత్యున్నత పదవులు పొందారని గుర్తు చేశారు. తొలుత శ్రీకృష్ణ పరమాత్ముని పూజలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో వనంలో సందడితో కార్తీక వనమాసం సందర్భంగా భారీ ఎత్తున తరలివచ్చిన వారికి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, అఖిల భారత యువ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సింహాద్రి చిత్తారి యాదవ్, నాయకులు వకదాని పుల్లారావు, లోకేష్ యాదవ్,లొడిగ వెంకన్న, అల్లిక వెంకటేశ్వర్లు, లిక్కి కృష్ణారావు,బండి రామ్మూర్తి,పుచ్చకాయల వీరభద్రం,చింతలచెర్వు లక్ష్మి, గోసు మధు,కనకబండి విజయలక్ష్మి,కురమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మధు,కార్పొరేటర్ దొడ్డా నగేష్,పొదిల సతీష్ యాదవ్,శివరాం యాదవ్, బండారు ప్రభాకర్,తెల్లబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రసంగాన్ని వీక్షించిన రైతులకు,ప్రజలకు ధన్యవాదాలు

### -బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి,ఖమ్మం: దేశ ప్రధాని నరేంద్రమోడీ ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేస్తూ చేసిన ప్రసంగాన్ని ఎల్‌సిడి ద్వారా వీక్షించి విన్న రైతులకు, ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్రంలోని 75 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎల్‌సిడిల ద్వారా ప్రధాని కార్యక్రమాన్ని వీక్షించి ఆయన ప్రసంగాన్ని వినాలని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గ కేంద్రాల్లో పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని ప్రసంగాన్ని వీక్షించి వినే కార్యక్రమాన్ని తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధాని రాష్ట్రానికి వస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖం చాటేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి వైఖరి తెలంగాణ అభివృద్ధికి ఎంత మాత్రం ఉపయోగపడకపోగా అభివృద్ధికి ఆటంకంగా మారిందని ఆయన పేర్కొన్నారు. ప్రధాని ప్రారంభించిన ఎరువుల కర్మాగారం ద్వారా తెలంగాణ రైతుల అవసరాలు తీరుతాయని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా జాతీయ రహదారుల నిర్మాణం వేల కోట్ల రూపాయలతో జరుగున్నాయని భద్రాచలం-సత్తుపల్లి రైల్వే లైన్ ప్రారంభోత్సవం కూడా ఈ ప్రాంత ప్రజలకు శుభప్రదమని ఆయన పేర్కొన్నారు. రామగుండం ఫెర్టిలైజర్ అండ్ కెమికల్ ఫ్యాక్టరీని జాతికి అంకితం చేస్తున్నటువంటి సందర్భంగా ప్రధాని చేసిన ప్రసంగం తెలంగాణ రైతులను,ప్రజలను ఆకట్టుకుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని జాతీ రహదారుల విస్తరణ కార్యక్రమాలను ఖమ్మం నగరంలోని రైతు సోదరులతో కలిసి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్, కేంద్రంలో భారతీయజనతా పార్టీ అధికారంలోకి రాబోతుందని, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత వేగంగా దూసుకుపోవటానికి ఇది ఒక అవకాశంగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల శారద, రాష్ట్ర నాయకులు గంటెల విద్యాసాగర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధులు వీరవల్లి రాజేష్ గుప్తా, నల్లగట్టు ప్రవీణన,మైనార్టీ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు పాషా,గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రవి రాథోడ్,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పమ్మి అనిత, ఎడ్యుకేషన్ సెల్ జిల్లా కన్వీనర్ ఆచంటి కోటేశ్వరరావు, బీజేపీ అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్,టూటౌన్ అధ్యక్షులు తాజ్‌నోత్ భద్రం,వన్‌టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్,త్రీటౌన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గుప్తా, వన్‌టౌన్ ప్రధాన కార్యదర్శి ఢీకొండ శ్యామ్, జిల్లా కార్యవర్గ సభ్యులు విక్రమ్ జాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మృత్యుంజయ,యువ మోర్చా అర్బన్ టౌన్ అధ్యక్షులు వల్లాల రమేష్,పసుమర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం టౌన్




## ఐక్యతతోనే మున్నూరు కాపుల ఆర్థికాభివృద్ధి

### -వన సమారాధన కార్యక్రమంలో ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం,నవంబర్ 13 ప్రభాతవార్త: మున్నూరు కాపులందరూ ఐక్యతతో ఉంటేనే ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతారని ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆర్జేసీ విద్యా సంస్థల ఆదినేత గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు.ఆదివారం కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన వన సమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్నూరు కాపుల్లో చైతన్యం ఉన్నప్పటికీ ఐక్యత లేకనే రాజ్యాధికారానికి దూరం అయ్యామన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సమూలంగా ఏర్పడితేనే రాజ్యాధికారం సాధ్యపడుతుందని ఆయన సూచించారు. ప్రతిఏటా ఇదే విధంగా మున్నూరు కాపులు ఐక్యతగా ఉండి వన సమారాధన కార్యక్రమాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. వన సమారాధన కార్యక్రమంలో భాగంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా కమిటీ నాయకులను ముఖ్య అతిథులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో తనికెళ్ళ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు యాసా పెద్ద మునేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేడిబోయిన గోపాల్‌రావు, ఉపాధ్యక్షులు గడల రామారావు, కోశాధికారి బండి లక్ష్మీనారాయణ,సహాయ కార్యదర్శి గాజుల వెంకటేశ్వరరావు, బీసీ జేఏసీ పాల్వంచ రామారావు, కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు, మున్నూరు కాపు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## ఖమ్మంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

కార్పొరేషన్,నవంబర్ 13 ప్రభాతవార్త: ఖమ్మం నగరంలో మున్సిపల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఈఎస్ఐ హాస్పిటల్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఖమ్మంలో ఈఎస్ఐ మాస్పిటల్ ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టియు నగర అధ్యక్షులు కంకణాల శ్రీనివాస్,మున్సిపల్ నగర అధ్యక్షులు జెట్టి గురవయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం రాంనగర్ కేంద్రంలో మున్సిపల్ నగర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. మున్సిపల్‌లో ఎలక్ట్రికల్, పంప్, ఎలక్ట్రికల్ గార్డెన్ సెక్షన్ శానిటేషన్‌లో దాదాపు 970 మంది కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి ప్రతి నెల ఈఎస్ఐ కార్డు పురున రూ. 400లు పైచిలుకు కటింగ్ చేస్తున్నారని, కాని కార్మికులకు జ్వరం, ఏదైనా పెద్ద జబ్బు వస్తే ఆసుపత్రి లేక ప్రైవేట్ ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారన్నారు. కావున జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఖమ్మంలో ఈఎస్ హాస్పిటల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు.




## ఖమ్మంలో పర్యటించిన పొంగులేటి

ఖమ్మం,నవంబర్ 13 ప్రభాతవార్త: టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఖమ్మం నగరంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పుట్టకోటలో బీరెడ్డి నాగిరెడ్డి మనుమడు అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. గొరిల్లా పార్కులో జరిగిన అంగన్‌వాడీ టీచర్ భవాని మనుమళ్ళ పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారులను దీవించారు. అదే విధంగా నగర బ్రహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్ఎన్‌మూర్తి తోటలో జరిగిన వన భోజన మహోత్సవంలో పాల్గొని ప్రసంగించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట టీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణకుమారి,డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,బొమ్మెర రాంమూర్తి,షేక్ ఇమామ్,చింతమళ్ళ గురుమూర్తి, మియాభాయ్,బోడా శ్రావణ్‌కుమార్,యువనేత గోపి, కరాటే వేణు,ఎండి ఫారూఖ్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వబ్రహ్మణులకు ప్రాధాన్యత కల్పించాలి

### -రాష్ట్ర కార్యదర్శి కృష్ణమాచారి

స్తంభాద్రి,నవంబర్ 13 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వ బ్రహ్మణ కుటుంబాలకు తగిన ప్రాధాన్యత కల్పించి సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడెపల్లి కృష్ణమాచారి డిమాండ్ చేశారు. ఆదివారం విశ్వకర్మ ఎంప్లాయిస్ డెవలప్‌మెంట్ సర్వీస్ ఆధ్వర్యంలో మామిడి తోటలో నిర్వహించిన కార్తీకమాస వన సమారాధన మహోత్సవంలో పలువురు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి నిర్వాహకులు వేదాస్ అధ్యక్షత వహించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో విశ్వబ్రహ్మణులకు ప్రభుత్వం అన్ని మండలాల్లోని వారిని సర్వే ద్వారా సంఖ్యను బట్టి సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు.తొలుత పలువురిని సన్మానించి మెమోంటోలు బహుకరించిన అనంతరం సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెన్నూరు పుల్లయ్యచారి,ప్రధాన కార్యదర్శి జయంత్ శ్రీనివాస్,రాష్ట్ర, జిల్లా నాయకులు తూముల నాగాచారి, గంటల సాంబశివరావు,చిట్టోజు రమేష్, కంది నాగాచారి,వెగ్గళం వెంకటేశ్వర్లు,బచ్చుల పద్మాచారి, వజ్రాల మల్లాచారి, కోడూరి మోహనాచారి,రామాడుగు నరసింహచారి, పురోహితులు కన్నెగంటి సైదాచారి, బ్రహ్మశ్రీ బ్రహ్మజీ,మోడీ వెంకటేశ్వర్లు, కార్పెటర్, స్వర్ణకారు సంఘాలు పాల్గొన్నారు.



## చింతల రమేష్‌పై దాడి చేసిన గుత్తా రవిపై కేసు నమోదు చేయాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్

ఖమ్మం,నవంబర్ 13 ప్రభాతవార్త: చింతల రమేష్‌పై దాడికి పాల్పడిన రఘునాథపాలెం మండల వైఎస్ ఎంపీపీ గుత్తా రవిపై తక్షణమే కేసు నమోదు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వై.విక్రమ్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యం విద్యార్థుల,యువకుల, ప్రజా సమస్యలపై పోరాడుతున్న చింతల రమేష్‌పై ఇలా వ్యక్తిగత కక్ష్య పెట్టుకొని చెప్పులతో దాడి చేయడం పట్ల ఆయన ఖండించారు. ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల కార్యదర్శి యస్.నవీన్‌రెడ్డి,సిపిఎం నాయకులు చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గూడు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

## -జామాయిల్ తోటలో డేరాలు వేసి బైఠాయించిన గిరిజనులు.

మణుగూరు క్రైమ్, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం విజయనగరం గ్రామం ప్రధాన రహదారి పక్కన గల ప్రభుత్వ జామాయిల్ తోటలో స్థానిక గిరిజనులు సుమారు 100మంది డేరాలు వేసి గూడు లేని నిరుపేదలమైన తమకు (గిరిజనులకు) ఇంటి స్థలాలు కేటాయించాలని ఆదివారం బైటాయించి ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేద గిరిజనులకు ఇంటి స్థలాలను ఇవ్వక పోగా ఉన్న ప్రభుత్వ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగిస్తూ కోట్లు దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఏండ్లు గడుస్తున్న సొంత ఇంటి జాగా లేక చిన్న పిల్లలతో నానా ఇబ్బందులు పడుతున్నామని బిటిపిఎస్ రైల్వేలైన్ ,కరకట్ట నిర్మాణ పనుల వలన తమ గ్రామాలకు ముంపు ఉందని ప్రభుత్వం,సంబంధిత అధికారులు స్ప ందించి గూడు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని అంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించి కూర్చున్నారు. విషయం



తెలుసుకున్న మణుగూరు ఎస్సై రాజ్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న గిరిజనులను నచ్చచెప్పి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ స్థలాలను అక్రమించడం చట్టరిత్యా నేరమని వారిని అక్కడి నుంచి పంపించి వేశారు. సాయంత్ర 5 గంటల సమయంలో డేరాలు వేసిన గిరిజనులందరూ తమకు న్యాయం కావాలంటూ పోలీస్‌స్టేషన్ వద్దకు రావడం కనిపించింది.

# యువత పార్టీ బలోపేతానికి సైనికుల్లా పని చేయాలి

**-అన్ని విధాలుగా యువతను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ -ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా**

## -యువతకు అండగా టీఆర్ఎస్ పార్టీ

మణుగూరు, ప్రభాతవార్త,

యువత టీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకలాపాల్లో భాగస్వామ్యం కావాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం "ప్రభాతవార్త"తో ప్రత్యేకంగా మాట్లాడారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని, యువతకు అండగా టీఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. అన్ని విధాలుగా యువతను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. ప్రతి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు



అందేలా కృషి చేయాలని, యువతను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నో రకాల ఉపాధి అవకాశాల రూపకల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక తయారు చేస్తుందన్నారు. ప్రతి ఒక్క ప్రభుత్వ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపు ఇచ్చారు. పినపాక నియోజకవర్గంలోని 7 మండలాల్లో పార్టీ యువజన విభాగం ఇంచార్జిలు ఆయా మండలాల్లో కమిటీలు వేస్తూ పార్టీ బలోపేతానికి, అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు తెలుపుతున్న సందర్భంగా వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలోనే అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, అర్హులైన ప్రతి కుటుంబానికి పథకాలు అందుతున్నాయని ఆయన తెలిపారు.

# ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మణుగూరు, ప్రభాతవార్త, :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.లక్ష్మీనారాయణ, కార్యదర్శి అక్కి నర్సింహారావులు అన్నారు. యాజమాన్యం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వేతన ఒప్పందం చేయాలని అనేక మార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ మొండి వైఖరి ప్రదర్శిస్తుందని అన్నారు. ఇప్పటికే రెండు సంత్సరాలు పూర్తయిన యాజమాన్యం కార్మికుల వేతన ఒప్పందంపై స్పందించకపోవడంతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగానే నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల సీపీఐ కార్యదర్శి జంగం మోహన్‌రావు,



ఏఐటీయూసీ అధ్యక్షులు తోట రమేష్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్వీ నాయుడు, అశోక్‌బాబు, శ్రీను, నర్సింహారావు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమపథకాలను ప్రజలకు తెలియజేయాలి

అశ్వాపురం,నవంబర్13,ప్రభాతవార్త.

రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ పటేల్ భద్రయ్య,మండల అధ్యక్షులు కోడి అమరేందర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో జరిగిన పార్టీ మండలస్థాయి సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ప్రతి కార్యకర్తకు పార్టీ అండదండగా వుంటుందని



తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,మండల ప్రధాన కార్యదర్శి మద్రి మల్లారెడ్డి,ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ,ఉపాధ్యక్షురాలు కొదుమూరి భారతి,సీనియర్ నాయకులు ఈదర సత్యనారాయణ,కొల్లు మల్లారెడ్డి,కందుల కృష్ణార్జునరావు,నియోజకవర్గ ఎస్సీ సెల్ కమిటి అధ్యక్షులు వెన్న అశోక్‌కుమార్,నేలపట్ల సత్యనారాయణరెడ్డి,గజ్జెల లక్ష్మారెడ్డి,మొగిళ్ళ వీరారెడ్డి,టేకుల సురేష్‌రెడ్డి,యువజన విభాగం మండల అధ్యక్షులు గద్దల రామకృష్ణ,మహిళా ప్రధాన కార్యదర్శి రావుల రాధమ్మ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గొర్రెముచ్చు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటి గ్రామశాఖ నూతన కమిటి

అశ్వాపురం,నవంబర్13,ప్రభాతవార్త.

అశ్వాపురం ముస్లిం,మైనారిటి గ్రామశాఖ కమిటిని ఆదివారం మండల అధ్యక్షులు షేక్ నయిామ్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. కమిటి అధ్యక్షుడిగా సయ్యద్ యాకూబ్ అలీ, ఉపాధ్యక్షుడిగా షేక్ దస్తగిరి,ప్రధాన కార్యదర్శిగా మొహ్మద్ అమర్,షేక్ చాంద్ పాషా,సహాయ కార్యదర్శిగా ఎస్‌కే సత్తార్, ఆర్గనైజిం గ్ సెక్రటరీగా ఎస్‌కే యాకూబ్ పాషా, అబ్దుల్ నజీమ్,మండల ప్రధాన కార్యదర్శిగా ఎండి అహ్మద్‌లను ఏకగ్రీవంగా ఎంపికచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేస్తూ 204 మైనారిటీ పాఠశాలలు ఏర్పాటు చేసిందని,రంజాన్ మాసంలో 800మసీదులలో



ఇఫ్తార్ విందులతో పాటు దుస్తులు పంపిణీ చేశారని,విదేశీ విద్యకు 20లక్షల రూపాయలు సహాయం అందిస్తోందని అన్నారు.




# సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలి



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేసే ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఏరియా సింగరేణి సెక్యూరిటీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. సింగరేణి ఆస్తులు కాపాడటంతోపాటు అధికారుల ఆదేశాల మేరకు అనేక కార్యక్రమాల్లో సింగరేణి సంస్థలు సేవలు అందిస్తున్నారని, కాంట్రాక్టు మారిన ప్రతి సారి షూ, యూనిఫాం, ఇతర డ్రస్సు మెటీరియల్‌కు సంబంధించి డిఫాజిట్ల పేరుతో వేలకు వేలు డిమాండ్ చేస్తున్నారని, ఈ విషయంపై అనేక మార్లు సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాలకు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోవడంలేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ ఏరియా అధ్యక్షులు మంగిలాల్, ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు రామఅవుతార్, సుధాకర్, రాజశేఖర్, శేఖర్‌బాబు, ఖాసీం, కరుణాకర్, ప్రభాకర్‌రావు, సాయిరాం, కోటేశ్వరరావు, ఇమామ్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యావిదానం దేశానికే ప్రమాదం



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విద్యావిదానం దేశానికే ప్రమాదకరమని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.కృష్ణ అన్నారు. మణుగూరు కో-ఎద్యూకేషన్ హైస్కూల్ నందు నిర్వహించిన యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. వచ్చే నెల 4న మణుగూరులో యూటీఎఫ్ జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు, మహా సభల విజయవంతం కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్కరు ఉపాధ్యాయులు మహా సభల ఏర్పాటులో భాగస్వాములు కావాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు బి.కిషోర్‌సింగ్, మురళీమోహన్, వెంకటేశ్వర్లు, మీరా హుస్సేన్, రాము, బిక్కు, జయరాజు, కారం సీతారామయ్య, విజయలక్ష్మీ, కుమారస్వామి, భాస్కర్‌రావు, కిరణ్ శ్రీనివాసరావు, కాంతారావు, నరేందర్, రాజా, విజయభాస్కర్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆ నలుగురు దుస్తుల పంపిణీ



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:

ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం మణుగూరు పట్టణంలోని శేషగిరినగర్ నందు నిరుపేదలకు దుస్తులు, బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జి.రాందాసునాయక్, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్, కోశాధికారి జి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపులు సామూహిక శక్తిగా ఎదగాలి

**-రాష్ట్ర జనాభాలో 22శాతం మున్నూరుకాపులే -ఐక్యతగా ముందుకు సాగితేనే బలంగా ఉంటాం**

**-మున్నూరు సంక్షేమ భవనానికి రూ.10ల కేటాయింపు -ఇల్లెందు కార్తీకమాస వనసమారాధనలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

రాష్ట్ర జనాభాలో 22శాతం ఉన్న మున్నూరుకాపులు ఐక్యంగా ముందుకు సాగుతూ సామూశిక శక్తిగా ఎదిగినప్పుడే గుర్తింపు



ఉంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్‌రావు, ప్రభుత్వ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, తెలంగాణ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ గడల శ్రీనివాస్ అన్నారు. ఇల్లెందు మండల మున్నూరుకాపు కార్తీకమాస వనసమారాధన మహోత్సవం లలితాపురం సమీపంలోగల మామిడితోటల అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర(గాయత్రిరవి) కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్‌రావు, ప్రభుత్వ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు, ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్‌నాయక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రను మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్నటి వరకు స్తబ్దతగా ఉన్న మున్నూరు కాపులు ఇప్పుడు ఐక్యంగా ముందడుగు వేస్తూ మున్నూరుకాపుల శక్తిని



తెలిపేలా కార్తీకమాస వనభోజనాల రూపంలో ఏకమవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు 22శాతం ఉన్నారని మున్నూరుకాపులు తలుచుకుంటే ఏదైనా సాధ్యమేనన్నారు. మున్నూరుకాపుల సంక్షేమానికై హైదరాబాద్‌లోని కోకాపేటలో ప్రభుత్వం సంక్షేమభవన నిర్మాణానికి స్థలం కేటాయంచడం



ఎంతో హర్షణీయమన్నారు. చట్టసభల్లో సైతం ఇద్దరు ఎంపీలు, 7గురు ఎమ్మెల్యేలు ఉన్నారని మంత్రి సైతం మనకులబాందవులే కావడం గర్వించదగ్గ విషయమన్నారు. మున్నూరు కాపులందరూ ఏకతాటిపైకి వచ్చి ఐక్యతను చాటితే రాష్ట్రంలో ప్రజాప్రతినిధులుగా కాపుకార్పోరేషన్‌ను ఏర్పాటుచేసుకుని మరింత బలోపేతం కావచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఇల్లెందు మున్నూరుకాపు పాత్రికేయులు వద్దిరాజు రవిచంద్రను పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వివిధ రంగాలలో రాణిస్తున్న మున్నూరుకాపులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దిండిగాల రాజేందర్, ఎస్.రంగనాథ్, పింగళి నరేశ్, దంతాల ఆనంద్, ముద్రగడ వంశీ, పగడాల చందు, మున్నూరుకాపు యూత్ రాఖేశ్,



వైశాఖ్, పెద్దినేని రాము మున్నూరుకుల బాంధవులు ఉన్నారు.

**-ఆత్మీయతానురాగాలు పెరుగుతాయి: బాణోత్ హరిప్రియ, ఎమ్మెల్యే**

కార్తీకమాస వనసమారాధన మహోత్సవాల పేరుతో వివిధ కులాలవారు ఏర్పాటు చేసుకునే కార్యక్రమాలతో ఆకుల బాంధవుల మధ్య ఆత్మీయతానురాగాలు పెరుగుతాయి. సంవత్సరానికి ఒక్కసారి అందరూ ఒకే వద్దకు చేరుకుని వారి కష్టసుఖాలను పంచుకుంటూ సరదాగా గడిపేందుకు ఎంతగానో దోహదపడుతుంది. నిత్యం బిజీగా ఉండే జీవనవిధానంలో ఇటువంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవడంతో ఆయా కులాలకు చెందిన వారి మధ్య సత్సంబందాలు ఏర్పడుతాయి. మున్నూరుకాపు కార్తీకమాస సమారాధన మహోత్సవం ఎంతోగొప్పగా నిర్వహించారు. మున్నూరుకాపు సంఘం సంక్షేమభవనం కోసం స్థలం కేటాయింపును పరిశీలిస్తాం.

## భారత్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందులోని భారత్ హైస్కూల్‌లో 1995–1996 పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1995లో తాను ఉపాధ్యాయునిగా విద్యార్థులకు చదువు చెప్పానని ఆరోజులు గుర్తుకొస్తున్నాయన్నారు. ఈ పాఠశాల నుంచే తన ప్రయాణం మొదైలందని, ఆ తర్వాత సొంతగా మార్గదర్శిని విద్యాసంస్థలను తన స్నేహితులతో కలిసి ప్రారంభించామన్నారు. ఈరోజు ఈ స్థాయికి



చేరానంటే ఈ పాఠశాలే పునాది అన్నారు. కార్యక్రమంలో భారత్ స్కూల్ కరస్పాండెంట్ మోహన్‌రావు, అప్పటి పూర్వ ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు అయినా అసంపూర్తిగానే ఆర్ అండ్ బి రోడ్డు

**- కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యం విడనాడాలి- రోడ్డు పనులు పూర్తి చేసి అవస్థలను తొలగించాలి**

### మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి

కామేపల్లి, ప్రభాతవార్త:

డోర్నకల్ నుండి వయా కామేపల్లి మండలం పొన్నెకల్లు మీదుగా ఇల్లందు వెళ్ళు ఆర్ అండ్ బి రోడ్డు మంజూరై పనులు మొదలుపెట్టి నేటికి 5సంవత్సరాలు కావస్తున్నా కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధికారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నేటికి అసంపూర్తిగానే ఉండిపోయిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి ఆదివారం ఆరోపించారు. పనులు పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేసిన రోడ్డు, బీటీ రోడ్డును జేసీపీలతో త్రవ్వటం వలన కంకర తేలి రోడ్డు మొత్తం గుంటలు పడి, కంకరతోనే దర్శనమిస్తుందని అన్నారు. దీంతో పాఠశాలకు వెళ్లుతున్న విద్యార్థులు, వాహనాలు వెళ్ళే సమయంలో రాళ్ళు లేసి పడటంతో విద్యార్థులు





గాయాల పాలు అవుతున్నారని అన్నారు. తరచూ ప్రమాదాల జరుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో ఇండ్లలోకి దుమ్ము, దూళి వస్తుండటంతో ప్రజలు అనారోగ్య పాలు అతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి పనులు చేపట్టి పూర్తి చేసి అవస్థలను నివారించాలని నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. లేని యెడల ఆర్ అండ్ బి ఆఫీసును ముట్టడిస్తామని, అలాగే రహదారిని నిర్బంధిస్తామని హెచ్చరించారు.




## ఉరుసు ఉత్సవాల గోడ పత్రికల్ని ఆవిష్కరించిన చీఫ్ విప్



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మండలం సత్యనారాయణ పురం నాగుల్‌మీరా మొలచాంద్ దర్గా 20వ ఉర్సు ఉత్సవాల గోడ పత్రికల్ని ప్రభుత్వ చీఫ్ విప్ డి.వినయ్‌భాస్కర్ ఆదివారం ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా ఎంతో భక్తి శ్రద్దలతో ఉరుసు ఉత్సవాలను సత్యనారాయణపురంలోని నాగుల్‌మీరా దర్గాలో నిర్వహిస్తుంటారని కొనియాడారు. ఈనెల 22,23 తేదీల్లో ఉర్సు ఉత్సవాలు జరగనున్నాయి. ఇల్లెందు పట్టణ, మండల మున్నూరుకాపు వనసామారాధన మహోత్సవానికి హాజరై ఆ తర్వాత దర్గా ఉత్సవాల గోడ పత్రికల్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాలిక్ లక్ష్మినారాయణ, రైతుబంధు సభ్యుడు పులిగండ్ల మాధవరావులు పాల్గొన్నారు.

## టీఆర్‌ఎస్‌లోకి వైఎస్‌ఆర్‌టీపీ నాయకుల చేరిక



ఇల్లెందు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ఇల్లెందు నియోజకవర్గం టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్‌రోడ్డు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ టీపీ నాయకులు పలువురు టీఆర్‌ఎస్‌లో చేరారు. ఆదివారం ఇల్లెందులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు ఆంతోటి రాకేష్, కాలె అభినయ్‌లు స్థానిక సర్పంచి సురేందర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరినట్లు ప్రకటించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ తదితరులు పాల్గొనగా, ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో గులాబి జెండా పవనాలు విస్తరిస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో లేవన్నారు. పార్టీలో చేరిన నాయకులకు పార్టీ నియమావళిసారం నిరంతరం పార్టీ పటిష్టతకు కృషి చేయాలని దిశానిర్ధేశం చేశారు.

## జేకే-5 ఓసీలో బొగ్గు నాణ్యతపై అవగాహన



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓసీలో ఆదివారం బొగ్గు నాణ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరియా క్వాలిటీ అధికారి ఎండి యూసఫ్ మాట్లాడుతూ వినియోగదారునికి నాణ్యమైన బొగ్గు అందించేందుకు ఉద్యోగులు తమవంతుగా కృషి చేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలపై తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, జనరల్ షిఫ్ట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, షిఫ్ట్ ఇన్‌చార్జి విజయ్‌కుమార్, శ్రీనివాసరావు, ఓవర్‌మేన్‌లు పాల్గొన్నారు.

# సమీకరణలతో మారే పరిణామాలు!

**- రాబోయే సార్వత్రిక ఎన్నికల దడ - యోచనలో ప్రజా ప్రతినిధులు- దీపం ఉండగానే చక్క దిద్దుకోవాలి!**



పరకాల- ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికలు ఇచ్చిన తీరును పలు రాజకీయ పార్టీలు ఆత్మ పరిశీలన చేసుకునే పరిస్థితులను కల్పించాయి. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలకు సార్వత్రిక ఎన్నికల దడ మొదలైనట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రాభోయే పరిణామాలపై సమీకరణలపై దృష్టి సారించినట్లు తెలుస్తోందని రాజకీయ అనుభవజ్ఞుక్షలు చెబుతున్నారు. ఈ క్రమంలో పరకాల నియోజకవర్గ పరిధిలో గొడ్లమీద పిల్లులు అన్న చందంగా అనుకూల సమయం ఆసన్నం కోసం వేచి చూస్తున్నారు. మరోవైపు ఒక ప్రధాన పార్టీ అలాంటి నేతలు. ప్రజాప్రతినిధులు కోసం పార్టీ ఆఫీస్ తలుపులు తెరిచి ఉంచాలని బాహాటంగానే చెబుతోంది. ఈ క్రమంలో ఆ నేతలు యోచనలో పడ్డారని చర్చనీయాంశంగా మారింది. అలాగే తమ పార్టీ నుంచి రాభోయే ఎన్నికల్లో టికెట్ నాకే అని అత్యంత ఆశతో కొందరు నేతలు గిరి గీసుకొని నమ్మకంతో ఉన్నారు. అదితే అదిష్టాన నేతలు టికెట్ ఆశపడుతున్న వారిలో ఎక్కువ మంది ఓటర్లు ఎవరివైపు ఉన్నారని అభిప్రాయాలపై ఇప్పటి నుంచే ఆరా తీస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయా పార్టీలో టికెట్ ఆశిస్తున్న వారి విషయంలో కొందరి పట్ల విముఖత ఉన్నట్లు అధిష్టానం దృష్టికి వచ్చినట్లు ఆయా పార్టీల అధిష్టానం వర్టీయులు చెబుతున్నారు. కొన్ని పార్టీలు సందిగ్ధ పరిస్థిలుల్లో ఉన్న నేతలను తమ పార్టీలో చేర్చుకునేందుకు తీవ్రంగానే ప్రయత్నిస్తున్నాయని సమాచారం. టికెట్ తమదేనన్న ధీమాతో ఆయా నేతలు ఇప్పటికే గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలను కలుసుకోవడంతో పాటు మృతులు, బాదిత కుటుంబాలను పరామర్శించే కార్యక్రమాలతో పర్యటనలు కొనసాగించడం గమనార్హం. కాగా రాభోయే సార్వత్రిక ఎన్నికల నాటికి సమీకరణల ప్రభావంతో పరినామాలు తారుమారయ్యే అవకాశాలు మెండుగా గోచరిస్తున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయలు వ్యక్తం చేయడం గమనార్హం.

## ప్రజలు ఆకాంక్షలకు అక్షర రూపం కాళోజి కవిత్వం



పరకాల, నవంబర్ 13, ప్రభాతవార్త

తెలంగాణ ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షలకు అక్షర రూపం కాళోజి కవిత్తమని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కమిటీ నిర్వహించిన ప్రజాకవి కాళోజి వర్ధంతి సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ... నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలం జులిపించిన కవిత్త మూర్తి కాళోజి అని, ఆయన కవిత్వం తెలంగాణ జీవన చలన శీలతకు అచ్చమైన నిదర్శనమని, ఆయన జీవితం తెలంగాణ చైతన్యానికి దర్పణం అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కాళోజి తన గళాన్ని, కలాన్ని ఆయుధంగా వాడారని కొనియాడారు. సీమాంధ్ర పెట్టుబడి దారులతో పాటు రాష్ట్ర సాధనకు అడ్డుగా నిలిచిన స్థానిక నాయకులపై కూడా కాళోజి విమర్శనాస్త్రాలు సంధించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణకు చెందిన వైతాళికులను, మహనీయులను, వాగ్గేయ కారులను, కవులను, సాహితీవేత్తలను, ప్రముఖులను ముఖ్యమంత్రి కల వ్రకుంట్ల చంద్రశేఖర్‌రావు గుర్తించి వారి జయంతి, వర్ధంతి వారి గుర్తుగా ఎన్నో కార్యక్రమాలు తెలంగాణ బాషా సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. ప్రజాకవి కాళోజి స్ఫూర్తిని సీఎం కేసిఆర్ కొనసాగిస్తున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చెందిన వైతాళికులను మహానుభావులను, కవులను సాహితి వేత్తలను, నిర్లక్ష్యం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దాశరథి, చాకలి ఐలమ్మ, కొమురంబీమ్, సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్, సురవరం ప్రతాపరెడ్డి లాంటి మరెందరో మహానుభావులం దరిని అధికారికంగా స్మరించుకుంటున్నామన్నారు. ప్రజాకవి కాళోజి ఆనాటి పాలకులను, వారి నిరంకుశ త్వానికి వ్యతిరేకంగా వారు అనుసరిస్తున్న విధానాలపై కలం ఎక్కుపెట్టి ప్రజలను చైతన్య పరచడానికి వారికి అర్ధమయ్యే భాషలో కవిత్వాన్ని, కతలను, పాటలను రచించారన్నారు. స్వాతంత్ర్య సమరయోదులుగా తెలంగాణ ఉద్యమం నాయకుడిగా ఎంతో మంది ఉద్యమకారులకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. పుట్టుక నీది బతుకంతా దేశానిది అని ఇచ్చిన పిలుపు ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారులకు స్ఫూర్తి నిచ్చిందన్నారు. కాళోజి రచించిన రచనలు ఎంతో మందిని కదిలించాయన్నారు. ఒక్క సిరాచుక్క లక్షలాది మెదండ్లను కదిలించిన మాదిరిగా కాళోజి రచనలు ఉద్యమాలకు ఊపిరిగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువతా తెలంగాణ హెల్త్ యూనివర్సిటికి గౌరవంగా కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటిగా నామకరణం చేసి ప్రభుత్వం గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ సమితి సభ్యులు పావుశెట్టి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పిఎసిఎస్ పరకాల వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్, మార్క ఉమాదేవి రఘుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ పంచగిరి శ్రీనివాస్, నాయకులు బొచ్చు బాబురావు, బొచ్చు వెంకటేష్, బొచ్చు సాగర్, మంద విజేందర్, చెరుపల్లి రాజేందర్, చెరుపల్లి రామకృష్ణ, మరుపట్ల మహేష్, ఏకు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

### వన సమారాధన తరలి వెళ్లిన యాదవులు

కామేపల్లి, ప్రభాతవార్త: అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వన సమారాధనకు మండలం నుండి యాదవులు భారీగా జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్ళారు. మల్లిబాబు యాదవ్ సారధ్యంలో యాదవులు వేళ తాళాలు, డప్పు వాయిద్యాలతో తరలివెళ్ళారు. కామేపల్లి నుండి కూడా యాదవులు వన సమారాధన మహోత్సవంకు ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లడం జరిగింది. యాదవ సంఘం నేత ముత్తిబోయిన రామ్మూర్తి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మేకల లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, మహేష్, హన్మంతరావు పాల్గొన్నారు.

### విద్యుత్ స్తంభాలను ఢీకొట్టిన లారీ

తిరుమలాయపాలెం,ఎ ప్రభాతవార్త :



అంత వేగంగా లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి పక్కనే ఉన్న విద్యుత్ స్తంబాలను డీకొట్టిన సంఘటన కొక్కిరేణి సమీపంలో శనివారం ఆర్ధరాత్రి చోటు చేసుకుంది. వరంగల్ వైపు నుండి ఖమ్మం వైపు వెలుతున్న లారీ ఖమ్మం వైపు వెలుతున్న ద్విచక్రపై వెల్తున్న ముగ్గురు వ్యక్తులను ఢీ కొట్టి పక్కనే ఉన్న గ్రానైట్‌కి వెళ్ళి విద్యుత్ స్తంబాలను అతి వేగంగా ఢీ కొనగా లారీ వేగానికి ద్విచక్ర వాహనంపై వెలుతున్న ముగ్గరికి తీవ్ర గాయాలు కాగా 8విద్యుత్ స్తంబాలు విరిగి విద్యుత్‌కి అంతరాయం కలిగిందని విద్యుత్ అదికారులు తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఉన్న క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా ద్విచక్ర వాహనంపై ఉన్న వ్యక్తుల వివరాలు తెలియాల్సి ఉంది. విద్యుత్ స్తంబాలను ఆదివారం ఉదయం కొన్ని స్తంబాలకు మరమ్మత్తులు చేసినట్లు తిరుమలాయపాలెం విద్యుత్ శాఖాధికారి రవి తెలిపారు. ఆయన లారీ డ్రైవర్ పై స్దానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఇక తెర మీదికి వచ్చే పథకం.... నిరుద్యోగ భృతి?

**- యువతను మాయ చేసే ఆకర్షణ!- యువ ఓటర్లపై గురి!**

పరకాల- ప్రభాతవార్త

ప్రస్తుతం రాజకీయ పార్టీలని నిరద్యోగ యువజన ఓటర్లపైనే దృష్టికి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు జరిగిన ఉప ఎన్నికలలో అప్పటికప్పుడే కొత్త పథకాలు పుట్టుకొచ్చాయి. ఆ పథకాలు కొత్త మేరకు ప్రధాన భూమిక పోషించాయని అనడంతో సందేహం లేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఉప ఎన్నికలలో ఓటర్లు కనివిని ఎరుగని తరహాలో తీర్పును ఇచ్చారు. ఽరాభోయే సార్వత్రిక ఎన్నికలలో ఆమోదయోగ్యమైన పథకాన్ని తెరమీదికి వచ్చే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి తొలి ఎన్నికల సందర్భంగా నుంచి నిరుద్యోగ భృతి అంటూ హామీ ఇస్తూనే వస్తుందని నిరుద్యోగ యువత విమర్శిస్తూనే ఉంది. అయితే ఓటర్లలో అత్యధికంగా ఉన్న నిరుద్యోగ యువజనులను తమ పార్టీ వైపు తిప్పుకోవడానికి ప్రధాన పార్టీలలో నిరుద్యోగ బృతి అనే పథకం ప్రధానంగా ముందుండేలా పోటీపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆ యువత ఆశపడుతోంది. 300 రోజులలోపే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో నిరుద్యోగ బృతిఅంశం ప్రధాన హామీగా అతవరించే అవకాశం లోకపోలేదని యువజనులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖంగా నిరుద్యోగ బృతి అనే పథకం అవరించనుందని భావిస్తున్నారు.




### రామదండు హిందు ఫౌండేషన్ కార్తీక పూజలు



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:

రామదండు హిందు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస పర్వదినాలను పురష్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల పరిధిలోని పెన్నాడవారిపాలెం గ్రామంలో వైభవోపేతంగా కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో 365ప్రమిదలతో దీపాలు వెలిగించి దీపోత్సవ కార్యక్రమాన్ని జరిపారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కాగా దీపారాధన నిమిత్తం గొట్టపు అప్పారావు 6కేజీల నువ్వుల నూనె, ఒత్తులను వితరణగా అందజేశారు. అయితే మరికొన్ని రోజులు దీపోత్సవ కార్యక్రమాలు జరుపుకోవాల్సి ఉండగా హిందు బంధువులు నువ్వుల నూనె, వత్తులను ఇచ్చి దైవ కార్యక్రమానికి సహకరించాలని రామదండు హిందు ఫౌండేషన్ సభ్యులు కోరారు.

### నాల్గొవ తరగతి ఉద్యోగుల సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:

అశ్వారావుపేట, దమ్మపేట మండలాల నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎస్‌కె సాదిన్ పాషా, రాష్ట్ర గౌరవ అద్యక్షులు కోడి లింగయ్యలు పాల్గొన్నారు. మూడు సంవత్సరాల కాలానికి గాను జరిగిన ఈ ఎన్నికలో ఎన్నికల అధికారిగా పాషా వ్యవహరించారు. కాగా నూతన అధ్యక్షునిగా అశ్వారావుపేట రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న తేజావత్ పూల వెంకన్నను ఎన్నుకోగా కార్యదర్శిగా ఐటిడిఎ కార్యాలయంలో పనిచేస్తున్న ఎం సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా వగ్గెల రాజులు, ఎస్‌కె గౌసుద్దీన్, సహాయ కార్యదర్శిగా పి మల్లిఖార్జునరావు, ఎస్‌కె బేగం, కోశాధికారిగా వై పుల్లయ్య, ప్రచార కార్యదర్శిగా కర్లకుంట విక్రమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఉదయ్‌కుమార్ బదిలీ

### ఇంచార్జి డిఓగా బాలకృష్ణ

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:



ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ ఉదయ్‌కుమార్ బదిలీ కాబడ్డారు. ఉన్నతాధికారుల నూతన ఆదేశాల మేరకు పదోన్నతిపై ఆయన మంచిర్యాల జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమల శాఖ జిల్లా అధికారిగా బదిలీకాబడ్డారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఇంచార్జిగా అశ్వారావుపేట పామాయిల్ కర్మాగార మేనేజర్ ఆకుల బాలకృష్ణను నియమించడం జరిగింది.

# ఖబరిస్తాన్ నిర్మాణానికి నిధులు కేటాయించరూ

**-గాజులతండాలో స్థలం ఉన్నా నిధుల లేమి-విరాళాలు సేకరించినా నిర్మాణానికి సమకూరని నిధులు**
**-ఎంఎల్ఏ సారూ..నిదులు విడుదల చేయరూ..-ముస్లింల వేడుకోలు**



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 13
సింగరేణి మండలం గుట్టకింద గుంపు పంచాయతీ గాజుల తండా గ్రామంలో కబరిస్తాన్ నిర్మాణానికి నిదులు కేటాయించకపోవడంతో పిల్లర్లతో అసంపూర్తిగా నిర్మాణపు పనులు నిలిచిపోయాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గాజులతండాలో 40కి పైగా ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నారు. ముస్లింలకు ప్రత్యేక కబర్రిస్తాన్ లేకపోవడంతో గుట్టకింద గుంపు గ్రామ సమీపంలో దాత పర్సా పట్టాభిరామారావు ఎకరం భూమిని విరాళంగా ఇచ్చారు. ఎలాగైనా కబరిస్తాన్ నిర్మాణాన్ని పూర్తిచేయాలని భావించిన ముస్లిం కుటుంబాలు విరాళాలు సేకరించి పనులు ప్రారంభించారు సేకరించిన నిధులతో పిల్లర్లు లేపి నిధులు సరిపోకపోవడంతో అంతటితో నిలిపివేసారు ఇపుడు ఆ ప్రాంతం చుట్టుప్రక్కల యధేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి ఇదే పరిస్థితి కొనసాగితే విరాళం ఎకరం భూమి కాస్త కనుమరుగయ్యే అవకాశం లేకపోలేదు. దీంతో స్థలం ఉన్నా కబరిస్తాన్ నిర్మాణం చేపట్టలేకపోతున్నామని స్థానిక ముస్లింలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నిదలు కేటాయిస్తేనే నిర్మాణపు పనులు పూర్తవుతాయని గ్రామ జమా మసీదు కమిటి అధ్యక్షులు సదర్ మదీనా, మండల మైనార్టీ నాయకులు గౌస్‌పాషా అన్నారు. ఈ విషయంలో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ చొరవ చూపి నిదులు మంజూరి అయ్యేలా చూడాలని కబరి స్తాన్ నిర్మాణం పూర్తయితే ఎంతో ప్రయోజకరంగా ఉంటుందని తెలిపారు.

# రోడ్డు మరమ్మత్తు చేయాలి: దుర్గాప్రసాద్



వైరా,నవంబర్13,ప్రభాతవార్త:
వైరా నుంచి జగ్గయ్యపేట రోడ్డు మార్గంలో గత నాలుగు సంవత్సరాలుగా గుంతలమయంగా మారి ప్రమాదాలకు దారితీస్తుంది. వెంటనే రోడ్డు మరమ్మత్తులు జరిపి ప్రజలు సౌకర్యవంతంగా ప్రయాణించే విధంగా చేయాలని వైరా మండల కాంగ్రేస్ పార్టీ కన్వీనర్ శీలం వెంకటనర్సిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడుతుఊ గత 8 సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం దున్నపోతుపై వాన కురుస్తున్నట్లు అభివృద్ధి పేరుతో ప్రజల దగ్గర వాహనదారుల దగ్గర పన్నుల రూపంలో వసూలు చేసి కోట్లాది రూపాయలను రోడ్ల మరమ్మత్తులకు వాడకుండా దారి మళ్లించి రోడ్ల మరమ్మత్తులు చేయకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందని, తక్షణమే ఇట్టి రోడ్డు అనేక యాక్సిడెంట్లు అయ్యాయని, వాహనదారులను రోడ్లపై ప్రయాణించే పరిస్థితి లేదని, ప్రజల ప్రాణాలను కాపాడాలని వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రేస్ పార్టీ తరపున ఉద్యమానికి సిద్ధమని టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రేస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, వైరా మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ గుగులోతు రాము, గొల్లపూడి కృష్ణారావు, ఆది ఆనందరావు, తాళ్ళ వసంతరావు, సంద్రు గోపి, బత్తుల శ్రీను, వాడపల్లి రామారావు, ముత్యాల కోటి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులందరూ ఐక్యతతో ముందుకు సాగాలి





వైరా,నవంబర్13,ప్రభాతవార్త:
వైరాలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో కార్తీకమాస వనసమారాధన జరిగింది. ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి స్థానిక మిట్టపల్లి శ్రీనివాసరావు, నాగేంద్రబాబు మామిడి తోట నందు జరిగిన మండల ఆర్యవైశ్య కార్తీక వనసమారాధన మహోత్సవం నందు వారు పాల్గొని మాట్లాడారు. ప్రతి ఆర్యవైశ్య సభ్యులు సంఘటితంగా ఉండి ఒకరినొకరు సహకరించు కోవాలని ఐకమత్యంతో ముందుకెళ్లాలని తెలిపారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలు ప్రారంభించారు. కార్తీకమాసం పురస్కరించుకొని సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. మహిళలకు ఆటల పోటీలు, డాన్స్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు యండ్రపుడి శంకర్, కోశాధికారి నూకల వాసు, నంబూరి మధు, రాయపూడి వెంకటేష్, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగి, కొణతాలపల్లి సుబ్బారావు, నూకల ప్రసాదరావు, మిట్టపల్లి సత్యంబాబు, పెనుగొండ ఉపేంద్రరావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, మిట్టపల్లి రాఘవరావు, కొణతాలపల్లి వెంకటసుజిత్, శబరినాథ్, రంగా సత్యనారాయణ, రంగా సింహాద్రి, రాయల అన్నపూర్ణ, మిట్టపల్లి కృష్ణవేణి, నూకల అన్నపూర్ణ, రంగా వాసవి, రాయపూడి రజిని, కమిటీ సభ్యులు, మండల ఆర్యవైశ్య సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లిలో 108 హనుమాన్ చాలీసా పారాయణం

కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:
కామేపల్లిలోని మహంకాళి రామనర్సయ్య నివాసగృహంలో 108 హనుమాన్ చాలీసా పారాయణాన్ని భగవన్నామ సంకీర్తనలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు వైభవంగా నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో మహంకాళి విజయలక్ష్మీ,వినయ్,ప్రత్యూష, అవధూతేంద్ర భక్తమండలి సభ్యులు వనం సూర్యప్రకాష్, నాగుబండి హన్మంతరావు, పెరుగు సైదులు, కోటగిరి రాము, సింహారావ్, పేరసాని సందీప్,కేసగాని శ్రీనివాస్ గౌడ్,నరసింహారావు, వెంకటరమణ, సత్యనారాయణ, రమేష్,యుగంధర్, పూజల కృష్ణ,గాదె రవి,ఖాసీం తదితరులు పాల్గొన్నారు.



## నేడు మండలంలో మంత్రుల పర్యటన

వైరా,నవంబర్13,ప్రభాతవార్త:
వైరా మండలంలో రేపు ముసలిమడుగు(ప్రైవేట్ ప్రోగ్రాం), వైరా మార్కెట్‌యార్డ్ నందు వ్యవసాయ శాఖామాత్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రవాణాశాఖామాత్యులు పువ్వాడ అజయ్‌కుమార్, శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి రానున్నారు.
సోమవారం ఉదయం 11.30 గంటలకు ప్రతిఒక్కరు వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైరా వ్యవశాయశాఖ మార్కెట్ వారు కోరారు.




## సోలార్ లైట్ల ఏర్పాటును పరిశీలించిన సింగరేణి అధికారులు

కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 13



ఓసి ప్రభావిత పంచాయతీలలో సింగరేణి యాజమాన్యం ఏర్పాటుచేస్తున్న సోలార్‌లైట్ల ఏర్పాటును ఆదివారం సింగరేణి ఇంజనీరింగ్ విభాగం అధికారులు పరిశీలించారు. భాగ్యనగర తండా పంచాయతీలో 20 సోలార్ లైట్లను ఏర్పాటుచేస్తున్నారు. మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా, ఉసిరి కా యలపల్లి, సీతారాం పురం, టేకులగూడెం గ్రామాలలో సోలార్ లైట్లను ఏర్పాటుచేస్తున్నారు ఇటీవలే ఓసి ప్రభావిత పంచాయతీలో సిఎస్ ఆర్ నిధుల నుండి సిసి రహదారుల నిర్మాణం పూర్తిచేసారు. భాగ్యనగర్ తండా సర్పంచ్‌సుజాత బన్సీలాల్ మాట్లాడుతూ పంచాయతీలలో విద్యుత్ బిల్లుల భారం అధికంగా ఉందని సింగరేణి యాజమాన్యంమరో సోలార్‌లైట్లనుఅందజేసేవిధంగాచర్యలు తీసుకోవాలన్నారు

## బదిలీలు, ప్రమోషన్ల షెడ్యూల్డ్ విడుదల చేయాలి



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 13
ఉపాధా ్యయులు బదిలీలు, ప్రమోషన్లకు సంబందించి షెడ్యూల్ విడుదల చేయాల యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జివి నాగమల్లేశ్వరరావు అన్నారు. ఆదివారం ఆ సంఘ 9వ మండల ఈ మహాసభలో మండల నూతన కమిటి అధ్యక్షులుగా ఎం నాగేశ్వరరావు, ప్రదాన కార్యదర్శిగా బి మంగీలాల్, ఉపాధ్యక్షులుగా ఎన్ శిరీష, ఎం శ్రీనివాసరావు, కోశాధికారిగా గంగాధర్‌లను ఎన్నుకున్నారు. జిలా ్ల అధ్యక్షులు మాట్లాడుతూ ఉపాధా ్యయులకు పెండింగ్‌లో ఉన్నా డిఎ విడుదల చేయడంతోపాటు ఏజెన్సీ అలవెన్సు జీవోలను ఇవ్వాలన్నారు అదేవిధంగా ఉపాధా ్యయులకు ఆరోగ్య కార్డులు పూర్తిస్థాయిలో అమలుపరచాలని, ఐటిడిఎ టీచర్ల సమస్య లను పరిష్కరించాలన్నారు ఆదర్శ పాఠశాల, కెజిబివి టీచర్ల సమస్యలను పరిష్కరించడంతోపాటు ఎస్‌ఎల్‌ఎస్ లెసన్‌ప్లాన్‌లను ప్రింటెడ్ బుక్స్ సరఫరా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అదికా రిగా ఎం నరసింహారావు, బి నాగేశ్వరరావులు వ్యవహరించగా ఈరియా, సూరియా, భాస్కర్, నాగలక్ష్మీ, రామారావు, కిష్టారావు, పాల్గొన్నారు

## తుడుందెబ్బ మహాసభను జయప్రదం చేయాలి



కారేపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 13
నవంబర్ 27న ఇల్లం దులో తుడుందెబ్బ సన్నా హాక మహాసభను జయ ప్రదం చేయాలని ఆదివాసీ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు బొర్రా స్వామి అన్నారు వ కొమ్ముగూడెం, గాంధీపురం ఎర్రబోడు,కోయగుంపు పాటిమీద గుంపు, చీమలపాడు,రేలకాయలపల్లి, అప్పాయిగూడెం, గుట్టకింద గుంపు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు .ఎస్టీ జాబితా నుండి లంబాడీలనే ప్రధాన డిమాండ్‌తో కరపత్రాలను విడుదల చేయాలని కోరారు ఆదివాసీలు ఈ సభకు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తాటి రామారావు,బుగ్గా సురేందర్, పులసం భద్రం, పొడుగు హరీష్, ముక్తి కోటేశ్వరరావు, ఈసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరంగా మున్నూరు కాపు వనసమారాధన







*కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణ పరిధిలోని కప్పలబంధం రోడ్‌లో గల డాక్టర్ సోమ లింగారెడ్డి మామిడి తోటలో ఆదివారం రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన కల్లూరు మండల మున్నూరుకాపు సంఘ వనసమారాధన కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి మున్నూరు కాపు చిన్నలు, పెద్దలు, పుర ప్రముఖులు, మహిళా మణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు పాల్గొని ఆనందంగా, ఆహ్లాదకరంగా సమయాన్ని గడిపి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రతిభా విద్యాసంస్థల అధినేత లక్కినేని ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి కాపులందరూ ప్రణాళికాబద్ధంగా ఐకమత్యంతో ముందుకు సాగటం వలన గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా కాపు సంఘాలను నిర్మించుకుని ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా బలమైన సంఘంగా మన కాపు సంఘం గుర్తింపు తెచ్చుకుందన్నారు. రాజకీయపార్టీలకతీతంగా ధీటుగా మొట్టమొదటి సారి నాగార్జున సాగర్‌లో కాపు సంఘం శిక్షణ తరగతులు నిర్వహించుకున్నామన్నారు. కాపులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేయాలని, రాష్ట్రంలో కాపు కార్పోరేషన్ ఏర్పాటు చేయటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సముఖత వ్యక్తం చేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 600 మండలాలో కాపు సంక్షేమ భవనాలను ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామని హామి ఇచ్చారు. కల్లూరు మండల కేంద్రంలో కాపు సంక్షేమ భవన్ నిర్మించేందుకు రూ. 20 లక్షలు నిధులను మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. ఐకమత్యంతో మన కాపు కులాన్ని పైకి తెచ్చి, అన్ని కులాలను కలుపుకుని వారికి కూడా చేయూతనిస్తూ ముందుకు వెళ్ళాలని ఆయన పిలుపునిచ్చారు. కాపు కుల అభివృద్ధి కోసం పోరాటాలు చేస్తూ మన పనులు సాధించుకోవాలని అన్నారు. రాజకీయాలు పార్టీలకతీతంగా కాపు కులస్తులందరూ ఒకే తాటిపైకి రావడంతోనే వారందరి ఆశీస్సులతోనే నేను ఈ స్థితిలో ఉన్నానన్నారు. ఈ నెల 20వ తేదీన ఖమ్మంలో జరిగే కాపు వనసమారాధనకు మండల కాపు సోదరులందరూ హాజరు అవ్వాలని ఆహ్వానించారు. అనంతరం నిర్వాహకులు ఆయన్ను గజమల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ లక్కినేని నీరజా రఘు, రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు, ఎస్పీఐటి చైర్మన్ ఆర్‌జేసి కృష్ణ, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు, డిప్యూటి స్పెషల్ కలెక్టర్ లక్కినేని కిషోర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిపిఓ లక్కినేని రమాకాంత్, పెనుబల్లి ఎంపిపి లక్కినేని అలైఖ్య, కల్లూరు మండల మున్నూరుకాపు సంఘం కాపు ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రజక సంఘం కార్తీక వనసమారాధన



*పెనుబల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుప్పెనకుంట్ల గ్రామంలో ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణవరపు శ్రీనివాసరావు, ఎంవిఐ సంగం వెంకట పుల్లయ్యలు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టీయూ రాష్ట్ర నాయకులు దేవరకొండ వెంకటేశ్వరరావు, సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శ్రీనివాసరావు, కుప్పెనకుంట్ల రజక సంఘం నాయకులు రాయల నారాయణ, కావేటి సత్యనారాయణ, దేవరకొండ వెంకట్రావు, ఈలప్రోలు కృష్ణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## తల్లాడ మండల యుటిఎఫ్ నూతన కమిటి ఎన్నిక

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 13*



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తల్లాడ మండల శాఖ 9వ మండల మహాసభ ఆదివారం ఖమ్మం యుటిఎఫ్ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు జి.వి నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీంపై నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ బిల్లును అంగీకరిస్తూ అమలు చేస్తున్న రాష్ట్రాలకు ఎగ్జిట పాలసీ లేదన్న వ్యాఖ్యలను ఖండించారు. కాంట్రీబ్యూషన్ పెన్షన్ స్కీంను వెంటనే రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. అనంతరం మండల నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి పర్మనాయక్, ప్రదానకార్యదర్శిగా బి సుధాకర్, ఉపాధ్యక్షులుగా జి పాపయ్య,జి ప్రగతికుమారి, కోశాదికారిగా ఇ సమ్మయ్య, కార్యదర్శులుగా జి ఎన్ మురళీకిష్ణ, బి కృష్ణార్జునరావు, ఎంపి దాస్, టి సునీత, ఆడిట్ కన్వీనర్‌గా షేక్ రఫీ ఎన్నికయ్యారు. నూతన కమిటికి జిల్లా కార్యదర్శి కె శ్రీకాంత శుభాకాంక్షలు తెలిపారు.

## సత్యనారాయణకు నివాళులర్పించిన సండ్ర



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 13*

తల్లాడ మండలం నూతన్‌కల్లుకు చెందిన మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు మామ రుద్రవరపు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఏ సండ్ర వెంకట వీరయ్య ఆదివారం వారింటికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి పూల మాలసవేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకుని కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తూము శ్రీనివాసరావు, వైరా మార్కెట్ డైరక్టర్ నాయుడు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శెట్టిపల్లి లక్ష్మణ్‌రావు, యువజన విభాగం అధ్యక్షులు శీలం శ్రీనివాసరెడ్డి, నూతనకల్ యూత్ అధ్యక్షులు పమ్మి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

## మండలంలో మాజీ మంత్రి సంభాని పరామర్శలు

*పెనుబల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త*





తెలంగాణ రాష్ట్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రమైన పెనుబల్లిలో మండల అధ్యక్షులు చెలికాని రాజబాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ రాహుల్‌గాంధి జోడో యాత్రకి దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల నుండి వస్తున్న స్పందన గురించి వివరించారు. తెరాస, బిజేపి ప్రజావ్యతిరేక పాలనని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలో దిశా నిర్దేశం చేశారు.

సంభాని పరామర్శలు...

మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన సత్తుపల్లి నియోజకవర్గ బిసి సెల్ కార్యదర్శి, పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు భోగి నరసింహారావు మాతృమూర్తి భోగి శాంతమ్మ ఇటీవల మృతిచెందగా కుటుంబాన్ని సంభాని పరామర్శించారు. శాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నరసింహారావు కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యాన్ని నింపి, వారి కుటుంబానికి అన్ని వేళలా కాంగ్రెస్ పార్టీ అండా ఉంటుందని భరోసా కల్పించారు. అలాగే మండల పరిధిలోని కొండ్రుపాడు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు గరిమెళ్ళ సత్యనారాయణను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ టిపిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, చెలికాని రాజబాబు, దగ్గుల రఘుపతిరెడ్డి, రామిశెట్టి మనోహర్ నాయకుడు, వడ్లమూడి కృష్ణయ్య, ఈడా కమలాకర్, గద్దె శ్రీనివాస్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, ఫకీర్ సాహెబ్, కాక వెంకటేశ్వర్లు, వాణీపతి, వంగా ప్రసాద్, జిల్లెల నర్సింహస్వామి, చిలుకుబత్తుల చెన్నారావు, కందుకూరు సత్యం, రాములు, నున్నా నాగేశ్వరరావు, గడిపర్తి శ్రీను, బెల్లంకొండ మధు, కోలా నాగేశ్వరరావు, చెక్కిలాల సతీష్, బొర్రా రవి, గోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య, పోతురాజు నరేంద్ర, చలమాల రాజ్‌కుమార్, రాధా, బల్లి కాసులు, జీడిమెట్ల రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభం

*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 13*

మండలంలోని అంజనాపురంలో ఆంజనేయస్వామి దేవాలయం పక్కన నూతనంగా నిర్మించిన భక్తాంజనేయ ఫిల్లింగ్ స్టేషన్ పెట్రోల్ బంక్‌ను కాంగ్రెస్‌పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్, కాపా వెంకటేశ్వర్లు, టిపిసిసి నాయకులు కొటారి మానవతారాయ్ చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉన్న బంకును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ తాహశీల్దార్ హర్‌సింగ్, మాజీ సర్పంచ్ రామ్‌చంద్రనాయక్, అంజనాపురం సర్పంచ్ కొమ్మినేని ప్రభాకర్‌రావు, నాయకులు కేతినేని చలపతి, కాపా సుధాకర్, దీవెల కృష్ణయ్య, ఎంపిటిసి రుద్రాక్ష బ్రహ్మం, ఇంజం కృష్ణార్జునరావు పాల్గొన్నారు.



## 21 వరకు ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్13:*

ఈ నెల 21 వరకు 2022-23 విద్యాసంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్ల గడువు ప్రభుత్వం పొడిగించిందని గ్రేస్ మిషన్ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.మల్లేశ్వర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని చదువు మధ్యలో మానివేసిన వారు, పదోన్నతి కావాలనుకునేవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మధిర జోన్‌లో సత్తా చాటిన బాణాపురం విద్యార్థులు





**ముదిగొండ,నవంబర్ 13, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో ఆదివారం ఖమ్మం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్‌లోని క్రికెట్‌లో నిర్వహించిన యు-16 బాల, బాలికల మధిర జోన్ స్థాయి క్రికెట్ ఎంపికలో బాణాపురం విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల హెచ్ఎం ప్రేమ్‌కుమార్, పీఈటి శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ రమా లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ చింతకాయల రామారావు, గ్రామ సీనియర్ నాయకులు పచ్చ సీతారామయ్య, ఎస్ఎంసీ సభ్యులు, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు విద్యార్థులను కోరారు.

# పోడు భూముల సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:**
పోడు భూముల సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవీఎస్‌లు ఆదివారం కోరారు. కామేపల్లి మండలం ఊట్కూరు, జాస్తిపల్లి నిర్వహిస్తున్న పోడు భూముల సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సాగుదారుల



సందేహాలను నివృత్తి చేస్తూ కట్టుదిట్టంగా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన సర్వేను నిర్వహించి సకాలంలో పూర్తి చేయాలని కోరారు. వచ్చే నెలలో ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నూతన అటవీ భూముల ఆక్రమణకు అనుమతించరాదని అన్నారు. అటవీ భూములు ఆక్రమణకు భవిష్యత్తులో గురికాకుండా గ్రామాల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని, గ్రామ సభల్లో తీర్మానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రవి, రమేష్, పోడు సాగుదారులు, ఫారెస్ట్ అధికారులు, ఎఫ్ఆర్సీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూమి సర్వేలో ఉద్రిక్తత-నిలిచిపోయిన పోడు సర్వే

**పినపాక ప్రభాతవార్త:**
మండలంలో పలుచోట్ల పోడుభూముల సర్వే వివాదస్పదంగా మారుతున్నాయి. మండల పరిధిలో జానంపేట పంచాయతీలోని ముకుందాపురం గ్రామానికి అనుకొని ఉన్న సర్జిత్ పల్లి బ్లాక్‌లోని పోడు భూమి సర్వే చేసే క్రమంలో శనివారం ముకుందాపురం గ్రామంకు చెందిన రైతులకు అమరాం కొత్తూరు, పాండురంగాపురం, ఇప్పలగుంపు గ్రామానికి చెందిన పోడు రైతులకు మధ్య వివాదం తీవ్రస్థాయికి దారి తీసింది. అదే విధంగా సీతారాంపురం గ్రామపంచాయతీలోకి భ్రమరాచపల్లి, పెంటన్నెగూడెం గ్రామాలకు చెందిన పోడు భూమి సర్వే చేసే క్రమంలో పోడు రైతలకు ఇదే సమస్య తలెత్తింది. స్థానిక ఇ బయ్యారం పోలీసులు సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకొని గోడవపడుతున్న పోడు రైతులు నిలువరించారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే క్రమంలో ఇరువర్గల వారు ఆ భూమి మాదంటే మాదంటూ గొడవలకు దిగి సర్వే చేయడానికి ఒప్పుకోకపోవడం వలన చేసేదేమీ లేక



అధికారులు తలలు పట్టుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీలో ఉన్న పోడుభూమి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకునే క్రమంలో పలు శాఖల సమన్వయంతో ఎఫ్ఆర్‌సి కమిటీలు వేసి పోడు భూములు సర్వేను నిర్వహించాలని అధికారులను ఆదేశించింది. క్షేత్రస్థాయికి వచ్చే సరికి పోడు భూమికి సంబంధించి కొత్తగా మరో సమస్య తలెత్తుతుంది. కొంతమంది బాధితులు చెబుతున్నా ప్రకారం పోడు భూమిని మొదటగా కొంతమంది కొట్టుకొన్నా సందర్భంలో అదే పోడులో కొత్తగా కొంతమంది చేరి ప్రస్తుతం సాగులో ఉన్నారు అని ఒకవర్గం చెబుతుండగా లేదు మేమే సాగులో ఉన్నాం కాబట్టి మాకు



ఇవ్వాలని మరొక వర్గం వారు వాదిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం పోడు చేసుకున్న సాగు రైతులను అర్జీలు పెట్టుకోమనుగా పైనా తెలిపిన ఇరు వర్గానికి చెందిన వారు పెట్టుకున్నారు. అలా పెట్టుకున్న అర్జీలకు గాను క్షేత్ర స్థాయిలో సర్వే నిర్వహించడానికి వెళ్ళిన అధికారులకు ఈ విషయంలో కొత్త సమస్య ఎదురవుతుంది. సర్వే చేస్తున్న పోడు భూమి మాదంటే మాదంటూ ఇరువర్గాలు ఘర్షణ దిగి కొట్లాట వరకు వెళుతున్నారు. ఇలాంటి సందర్భంలో అధికారులకు ఏమి చెయ్యాలో తెలియని పరిస్థితి, ఉన్నతాధికారులు విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని పై రెండు వర్గాల పోడు రైతులు కోరుతున్నారు.

# ఘనంగా ఆట బాలోత్సవ వేడుకలు- -అలరించిన చిన్నారి నృత్యాలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి రామాలయం సన్నిధిలోని మిథిలా స్టేడియంలో జాతీయ స్థాయిలో ఆట బాలోత్సవ వేడుకలు రెండు రోజుల నుండి ఘనంగా నిర్వహిస్తున్నారు. బెక్కంటి చారిటబుల్ ట్రస్ట్, అవార్డ్స్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భద్రాద్రి క్షేత్ర ప్రతిభను దేశవ్యాప్తంగా చాటిచెప్పే విధంగా ఆట బాలోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం వేడుకల్లో భాగంగా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన కూచిపూడి నృత్యకళాకారుల నృత్య ప్రదర్శనలతో చూపరు






లను మంత్రముగ్ధలను చేశారు. ముఖ్యంగా శాస్త్రీయ కూచిపూడి నృతకార్య క్రమంలో సీనియర్ విభాగం నందు కుమారి సాయితన్మయి నృత్యప్రదర్శన నిర్వహకులను, చూపరులను ఎంతగానో ఆకర్శిం చింది. ఈమె గతంలో కూడా అనేక వేదికల్లో ప్రదర్శనలు ఇచ్చి కూచిపూడి విద్వాంసుల మన్ననలతో పాటు పలువురి వక్తల మన్ననలను పొందింది.




# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**తిరుమలాయపాలెం,నవంబర్ 13, ప్రభాతవార్త :**
ప్రజలకు సేవ చేయడం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని యూనిట్ ఆఫ్ మాల మండల అద్యక్షుడు గుజ్జా రామకృష్ణ ఆదివారం పేర్కొన్నారు. బచ్చోడు గ్రామంలో యూనిటీ ఆఫ్ మాల కమిటీ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా నాయకులతో కలిసి ప్రారంభించారు. స్త్రీ వైద్య నిపుణులు కె స్వర్ణకుమారి, గుండె, షుగర్ వ్యాధి నిపుణులు జి కిరణ్‌కుమార్, మానసిక వైద్య నిపుణులు వి శివకృష్ణలు పాల్గొని రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆరోగ్యాన్ని కాపాడుకునే విధానాన్ని ఆరోగ్య నియమాలను వైద్యులు రోగులకు వివరించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం పలువురిని ఖమ్మం ఆస్పత్రికి సిఫారసు చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందుల ఉపేందర్, గుమ్మడి కనకరాజు, సుందర్‌రావు, సీతారాములు, మహిళా అద్యక్షురాలు నాగలక్ష్మీ, రిటైర్డ్ ఆర్డీవో గులగట్టు ఎల్లయ్య, శౌరీ, స్థానికులు గొర్రెపాటి రమేష్, యాదగిరి సందురాజు, కొండలు, వీరభద్ర, సతీష్, వెంకటేష్, మధు, రవి, విజయ్, శ్రీను, మల్లయ్య పాల్గొన్నారు.

# గాయపడిన ఫోటోగ్రాఫర్‌కు పరామర్శ



**తిరుమలాయపాలెం,నవంబర్ 13, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని సుబ్లేడ్ గ్రామానికి చెందిన రాము నిరుపేద కుటుంబంలో జన్మించి ఫోటోగ్రాఫట్ వృత్తిని ఉంచుకొని జీవనం సాగిస్తున్న ఫోటోగ్రాఫర్‌కి అనుకోకుండా రోడ్డు ప్రమాదంలో ఇబ్బందులకు పడేసింది. రాము ఇటీవల ఖమ్మం నుంచి సుబ్లేడు గ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఆర్టీసీ బస్సు వెనకనుండి ఢీకొనగా ఆయనకు తీవ్ర గాయాలైయ్యాయి. కాగా ఆయన ఖమ్మంలోనే ఆస్పత్రిలో చేరి చికిత్స పొంది సుబ్లేడ్ గ్రామంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న రాముని సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఆయనను పరామర్శించి ఓదార్చి ఆర్డికంగా ఆధుకునేందుకు జిల్లా కమిటీకి తెలియజేస్తామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో సీనియర్ ఫోటో గ్రాఫర్ ప్రవీణ్‌కుమార్, రమేష్, ప్రముఖ పాత్రికేయుడు గోవింద, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ శ్రమదానం -రోడ్డుకు మరమ్మత్తులు

**సారపాక, ప్రభాతవార్త:**
మండలంలోని సారపాక పంచాయతీ పరిధిలోని భాస్కర్‌నగర్ కోడిగుడ్ల ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న కాలనీలో రోడ్ సౌకర్యం సక్రమంగా లేక భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం చేసి ఆ కాలనీకి రోడ్డు నిర్మాణం చేపట్టారు. అధికారులు కలగజేసుకుని ఈకాలనీలో కనీసం తాగడానికి మంచినీళ్లు కూడా రావటం లేదని సరైన డ్రైనేజ్ కూడా లేదని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. గ్రామపంచాయతీ వారు తక్షణమే కనీసం కచ్చా డ్రైనేజ్ అయినీ నిర్మించి గ్రావెల్ రోడ్లు వెయించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది. మండల కార్యదర్శి మువ్వా వెంకటేశ్వరావు మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికలు జరగకపోవడం వలన అభివృద్ధి పడిందని, తక్షణమే ఎన్నికలు జరిపించి అభివృద్ధి కుంటిపడిందని కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పేరాల శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరావు, ఎం.డి.సాజిత్, కనితివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రామయ్యను దర్శించుకున్న వేలాది మంది భక్తులు

**రామనామంతో మారుమోగిన భద్రాద్రి**
**-అధిక సంఖ్యలో నిత్యకళ్యాణంలో పాల్గొన్న దంపతులు**
**-గోదావరి తీరంలో భక్తజన సందోహం**
**-కరకట్టపై భారీగా వాహనాలు మొహరించడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు**
**-నేడు కార్తీక మూడవ సోమవారం జనసంద్రంగా మారనున్న గోదావరి తీరం**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : హిందువులకు అతి పవిత్రమైన కార్తీకమాసం చివరిదశకు చేరుకోవడంతో పాటు వరుసగా రెండు రోజులు సెలవు దినాలు రావడంతో దేశనలుమూలల నుండి వేలాదిమంది భక్తులు ఆదివారం నాడు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం చేరుకున్నారు. వీరితో పాటు స్థానిక భక్తులు వేలాదిగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించారు. భక్తుల యొక్క పుణ్యస్నానాలతో పాటు, కార్తీక దీపాలతో గోదావరి నది కార్తీక శోభను సంతరించుకుంది. గోదావరి స్నాన ఘట్టాల వద్ద ఎటు చూసినా భక్తుల కోలాహాలంతో పండుగ వాతావరణం సంతరించుకుంది. భక్తులు పుణ్యస్నానం అనంతరం అత్యంత పవిత్రతతో ఉపవాసంతో శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. మరొక సారి భద్రాచలంలో ముక్కోటి, కళ్యాణం ఉత్సవాలను తలపించే స్థాయిలో భక్తులతో భద్రాచలం నలుమూలల రామనామస్మరణతో మారుమ్రోగింది. భక్తుల



దర్శనార్ధం రామాలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను కల్పించారు. ఆదివారం ఒక్క రోజే సుమారు 15 నుండి 20 వేల మంది శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నట్లు అదేవిధంగా గణనీయంగా రూ.17,50 వేల విరాళాలు వచ్చినట్లు దేవస్థాన అధికారులు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

**-రామయ్య నిత్యకళ్యాణంలో అధిక సంఖ్యలో పాల్గొన్న దంపతులు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి సన్నిధిలో జరిగిన నిత్యకళ్యాణంలో వందలాది సంఖ్యలో దంపతులు పాల్గొని శ్రీస్వామి వారి కళ్యాణాన్ని కన్నులారా వీక్షించి తరించారు. కళ్యాణంలో పాల్గొని దంపతులతో దేవాలయం ప్రాంగణం మొత్తం నిండిపోయింది. వేదపండితులు ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

**-నేడు కార్తీక మూడవ సోమవారం జనసంద్రంగా మారనున్న గోదావరి తీరం**

నేడు కార్తీకమాసం మూడవ సోమవారం సందర్భంగా వేలాదిమంది భక్తులు పుణ్యగోదావరిలో స్నానమాచరించే అవకాశాలు ఉన్నాయి. జనసంద్రంగా మారనున్న గోదావరి స్నానఘట్టాల యందు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని, సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు కాలకృత్యాలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పారిశుధ్యం పనులకు పూర్తిగా తిలోధకాలు పలికారని, కనీసం తెల్లవారు జామున వచ్చే భక్తులకు విద్యుత్ కాంతులను కల్పించడంలో కూడా అధికారులు విఫలమయ్యారని భక్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా కరకట్ట మొత్తం వాహనాలతో నిండి పోవడంతో పుణ్యస్నానానికి గోదావరి నదిలోపలికి ప్రవేశించడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఎక్కడా సెక్యూరిటీ ఏర్పాటు చేసిన దాఖాలు కనిపించడం లేదని రామభక్తులు విమర్శిస్తున్నారు.

# చెరకు రైతులకు చేదును మిగిల్చిన మధుకాన్ షుగర్స్

**-చెరకు మద్దతు ధర ప్రకటించకుండానే క్రషింగ్ ప్రారంభం**
**-రూ.3,500 మద్దతు ధర చెల్లించాలని చెరకు రైతుల డిమాండ్**
**-ఎండి నామా కృష్ణయ్య వాహనాన్ని అడ్డగించి ఆంధోళన చేసిన రైతులు**
**-ఫ్యాక్టరీ యాజమాన్యంపై చెరకు రైతుల ఆగ్రహం**





నేలకొండపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త: మధుకాన్ సంస్థల వ్యవస్థాపకుడు, టిఆర్ఎస్ పార్టీ లోక్‌సభాపక్ష నాయకుడు నామా నాగేశ్వరరావు మధుకాన్ షుగర్స్ కు వస్తున్నాడని గంపెడు ఆశలతో వచ్చిన చెరకు రైతులకు నిరాశనే మిగిల్చింది. చెరకు రైతులకు తీపి కబురు అందుతుందని ఆశించిన చెరకు రైతాంగానికి చేదు అనుభవాన్ని మిగిల్చింది. మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ యాజమాన్యం చెరకు మద్దతు ధర ప్రకటిస్తుందని ఆశించిన చెరకు రైతులకు నైరాశ్యం కల్గించింది. ఒక దశలో మధుకాన్ షుగర్స్ ఎండి నామా కృష్ణయ్య వాహనాన్ని అడ్డగించిన చెరకు రైతులు తీవ్ర ఆగ్రహంను వ్యక్తం చేసారు. ఫ్యాక్టరీ యాజమాన్యం తీపి కబురు చెబుతారని భావించిన చెరకు రైతులకు చేదు మిగిల్చింది. 2022-23 సంవత్సరంకు గాను రాజేశ్వరపురం గ్రామ సమీపంలోని మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ నందు 21వ చెరకు క్రషింగ్ ప్రారంభోత్సవానికి ఆదివారం ఫ్యాక్టరీకి వచ్చిన చెరకు రైతులకు కల్గిన చేదు అనుభవం ఇది. మధుకాన్ షుగర్స్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ నందు మధుకాన్ సంస్థల వ్యవస్థాపకుడు, టిఆర్ఎస్ లోక్‌సభాపక్షనేత, ఖమ్మం ఎంపి నామా నాగేశ్వరరావు దంపతులు ఆదివారం ఫ్యాక్టరీలో దేవుని చిత్రపటంల ముందు పూజలు చేసారు. అనంతరం చెరకు క్రషింగ్‌ను ప్రారంభించారు. ఆతర్వాత ఫ్యాక్టరీ చరిత్ర, లాభనష్టాల గురించి నామా నాగేశ్వరరావు సుధీర్ఘోపన్యాసం చేసారు. ఫ్యాక్టరీ 20ఏళ్ళ చరిత్రలో 17 సార్లు నష్టాలు, 3సార్టు మాత్రమే లాభాలు వచ్చాయని ఎంపి నామా నాగేశ్వరరావు చెప్పారు. నేను రైతు బిడ్డను, ఈ ఫ్యాక్టరీ రైతులదని ఆయన చెప్పారు. నష్టాలు వస్తున్నా రైతుల కోస ం ఫ్యాక్టరీ నడుపుతున్నామని ఆయన చెప్పారు. కానీ, ఈ ఏడాది ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ సీజన్‌కు చెరకు మద్దతు ధర ప్రకటించకుండానే ఫ్యాక్టరీలో చెరకు క్రషింగ్ ప్రారంభించడం పట్ల చెరకు రైతులు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ ఏడాది ఫ్యాక్టరీ క్రషింగ్ సీజన్‌కు కొందరు రైతులు కారుల్లో రావడం పట్ల నామా నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యానాల పై చెరకు రైతులు మరింత ఆగ్రహం వ్యక్తం చేసారు. గత ఏడాది క్రషింగ్ సీజన్‌కు చెరకు మద్దతు ధర రూ.3100లు ఇచ్చారని, ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ధరతో కల్పి చెరకు మద్దతు ధర రూ.3,500లుగా ప్రకటించాలని చెరకు రైతులు గట్టిగా డిమాండ్ చేసారు. ఒకటి, రెండు రోజులలో ఫ్యాక్టరీ యజమన్యంతో రైతులు కల్సి కూర్చుని చెరకు మద్దతు ధరను నిర్ణయించుకోవాలని చెప్పి నామా నాగేశ్వరరావు వేదిక దిగి వెళ్తుండగా చెరకు రైతులు గట్టిగా కేకలు వేస్తూ ఆంధోళన చేసారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. ఫ్యాక్టరీలో నామా నాగేశ్వరరావు ఉండగానే ఫ్యాక్టరీ ఎండి నామా కృష్ణయ్య కారును రైతులు అడ్డగించి ఆంధోళన చేసారు. మద్దతు ధర ప్రకటించాలని రైతులు డిమాండ్ చేసారు. అయినా ఏమాత్రంపట్టనట్లుగా ఫ్యాక్టరీ యాజమాన్యం తమ వాహానాలలో వెళ్ళటంతో చెరకు రైతులు కొంత సేపు ఆంధోళన చేసారు. ఇక్కడి ఫ్యాక్టరీ చెరకు క్రషంగ్‌లో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు నలమల వెంకటేశ్వరరావు, చెరకు అభివృద్ది మండలి అద్యక్షుడు నెల్లూరి లీలాప్రసాదు, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, ఫ్యాక్టరీ సిజిఎం కోటయ్య, సిడిసి మాజీ చైర్మన్ యాజా విష్ణువర్దన్‌రెడ్డి, రైతు సంఘాల ప్రతినిధులు రచ్చా నర్సింహరావు, నెల్లూరి భద్రయ్య, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల శ్రీనివాసరావు, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, చింతనిప్పు సైదులు, కమధనపు కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



## కాళోజీ నేటి తరానికి ఆదర్శం : మంత్రి పువ్వాడ

కార్పొరేషన్,నవంబర్ 13 ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ కావాలి, రావాలి అని తన జీవితాన్ని తెలంగాణ కోసం త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు నేటి తరానికి ఆదర్శమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా ఖమ్మం బస్టాండ్ ఆర్ఎం ప్రభులత ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపు నందు కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన ప్రాంత బిడ్డల త్యాగాలను మనందరం గుర్తు చేసుకొని వారి అడుగు జాడల్లో నడవాలనే ఉద్ధేశ్యంతో జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభ్వుం ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. సమాజంలో జరుగుతున్న ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపైన ఆయన కవితల ద్వారా చైతన్యవంతులను చేశారని, ఆయన స్ఫూర్తితో నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. తెలంగాణ అక్షరజ్యోతి వ్యాపింపజేయాలన్న తపనతో ఆంధ్ర సారస్వత పరిషత్‌ను స్థాపించిన ప్రముఖుల్లో కాళోజీ ఒకడని మంత్రి తెలిపారు. రజాకార్ల దౌర్జన్యాన్ని ప్రతిఘటిస్తూ 1945లో పరిషత్ ద్వితీయ మహాసభలను దిగ్విజయంగా నిర్వహించడంలో కాళోజీ ప్రదర్శించిన చొరవ, ధైర్య సాహసాలను అతని అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని మంత్రి కొనియాడారు.

## ఎంపీ రవిచంద్రను కలిసిన చాంబర్ కార్యవర్గం

**-శాలువాలతో సత్కరించిన ఎంపీ**

ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి,ఖమ్మం:



ఇటీవల నూతనంగా ఎన్నికైన చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్రను మర్యాదపూర్వకంగా కలిసింది. చాంబర్ అభివృద్ధికి సహకరించాలని నూతన పాలకవర్గం కోరింది. ఈ మేరకు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఆదివారం రవిచంద్రను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. వారిని శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి అభినందించారు. చాంబర్ ఆఫ్ కామర్స్‌కు తన సహాయ సహకారాలు,ఆశీస్సులు ఎప్పుడు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ గౌరవ అధ్యక్షులు మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షుడు సోమ నరేష్,సహాయ కార్యదర్శి మన్యం కృష్ణయ్య,కోశాధికాఇ తల్లాడ రమేష్, కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్,విడాల శ్రీను,పాయల నాగేశ్వరరావు,శేషగిరిరావు, మిర్చిశాఖ అధ్యక్షుడు మాటేటి నాగేశ్వరరావు,దిగుమతి శాఖ కార్యదర్శి ముత్యం ఉప్పల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా అసిస్టెంట్ ఫోర్‌మెన్ మెకానికల్ రాత పరీక్ష

కొత్తగూడెం, నవంబర్ 13 - ప్రభాతవార్త: సింగరేణిలో అసిస్టెంట్ ఫోర్‌మెన్ మెకానికల్, టీఅండ్ఎస్ గ్రేడ్ సీ పోస్టుల భర్తీ కోసం ఇంటర్నల్ అభ్యర్థులకు ఆదివారం రాత పరీక్ష నిర్వహించారు. మహి ళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జీఎం పర్సనల్ బసవయ్య పరిశీలించారు. మొత్తం 56 పోస్టులకు గాను 149 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేశారు. మొత్తం 144 మంది పరీక్ష రాశారు. సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సీసీ కెమేరాల నిఘా మధ్య పరీక్షను పకడ్బందీగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శారద, వేణుగోపాల్, పీవీఎస్ శాస్త్రీ, ప్రవీణ్ కుమార్, పీవో హాషీమ్ పాషాలు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి

కొత్తగూడెం, నవంబర్ 13 - ప్రభాతవార్త: ఈ నెల 14వ తేదీన సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని అన్నిశాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని డీఆర్వో అశోక్ చక్రవర్తి తెలిపారు. ప్రజలు వారి సమస్య లకు సంబంధించిన అంశాన్ని లిఖిత పూర్వకంగా అంద జేయాలనిఆయన సూచించారు. ఉదయం 10.30 గంటల కు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభంఅవుతుందని అన్నారు.